జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
NEWS IS RIGHT
https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 311 విశాఖపట్నం | శనివారం 08 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00

## కొత్త టెక్నాలజీ బోట్లతో మత్స్యకారులకు ఎంతో ఉపయోగం: కిరణ్ రిజిజు



మచిలీపట్నం: కొత్త టెక్నాలజీతో బోట్లను తీసుకురావడం వలన మత్స్యకారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ అండ్ భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్స్ శాఖల సమన్వయంతో మత్యకారులకి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు,బందరుఎంపీబాలసౌరి,రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, మత్యకార సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులకు సముద్రంలో ఏ విధంగా చేపల వేట చేయాలి, సముద్రంలో ఏ ప్రదేశంలో ఎక్కువగా మత్యసంపద లభ్యమవుతున్నాయి, సముద్రంలో అలల ఉధృతి ఏ విధంగా ఉన్నది లాంటి విషయాలను ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునే విధంగా భారత ప్రభుత్వం ఆజాదిక అమృత్ మహోత్సవాల్లో భాగంగా యాప్ లు తయారుచేసి మత్స్యకారులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం నిర్వహించే నాలుగు వర్క్ షాపులలో మొదటి అవగాహన సదస్సు మచిలీపట్నంలో నిర్వహించినందుకు మచిలీపట్నం ప్రజల తరఫున బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి కేంద్రమంత్రి కిరణ్ రిజిజుకు, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మత్స్యకారుల సంక్షేమానికి అవసరమైన సమాచార వ్యవస్థను ఒక యాప్ ద్వారా ఎప్పటికప్పుడు అందించడం కోసం స్వామినాథన్ ఫౌండేషన్ తరఫున శాస్త్రవేత్తలు ప్రకృతి విపత్తుల గురించి సముద్ర స్థితిగతుల గురించి సమాచారం అందించే తీరు ప్రశంసనీయమని ఎంపీ తెలిపారు.

# ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు
## షార్ట్‌సర్క్యూట్‌తో 5 బోగీలు దగ్ధం

యాదాద్రి : యాదాద్రి జిల్లాలో శుక్రవారం ఉదయం ఫలక్‌నుమా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా బోగీలో మంటలు చెలరేగి మొత్తం 5 బోగీలకు ఒక్కసారిగా వ్యాపించాయి. ప్రయాణీకులంతా రైలు నుండి కిందికి దిగిపోవడంతో పెనుప్రమాదం తప్పింది.

**5 బోగీలు దగ్ధం...**

తొలుత ఎస్ 4, ఎస్ 5 బోగీల్లో దట్టమైన పొగలు వస్తున్నట్లు గుర్తించిన సిబ్బంది వెంటనే లోకోపైలట్‌కు సమాచారం అందించారు. దీంతో రైలును పగిడిపల్లి-బమ్మాయిపల్లి మధ్య ఆపేశారు. భయాందోళనలతో ప్రయాణికులంతా రైలు నుండి కిందికి దిగిపోయారు. ఈ ఘటనలో 5 బోగీలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ



గాయాలుకాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలికి చేరుకున్న రైల్వే సిబ్బంది బోగీల మధ్య లింక్‌ను వేరు చేసి, రైలును ముందుకు తీసుకెళ్లారు. రైల్వే అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. అగ్నిమాపక యంత్రాల సాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

**రైలులో 1500 మంది ప్రయాణికులున్నారు...**

ఈ రైలులో దాదాపు 1500 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రమాదంపై రైల్వే అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఫలక్ నుమా ఎక్స్‌ప్రెస్ రైలు గంటకు 80 నుండి 100 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. భువనగిరి సమీపంలో రైలు వేగాన్ని తగ్గించడంతో మంటలను గుర్తించారు. ఈ రైలులోని ఎస్3, ఎస్4, ఎస్5, ఎస్6 కోచ్‌లు దగ్ధమైనట్లు సమాచారం.

**ఘటనా స్థలానికి చేరుకున్న దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్...**

ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ వెంటనే ఘటనాస్థలికి చేరుకొని పరిశీలన చేపట్టారు. ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ హౌరా నుంచి సికింద్రాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మరో గంటలో ప్రయాణికులు గమ్యస్థానానికి చేరుకుంటారనగా ఈ ప్రమాదం జరిగింది. మంటలు ఇతర బోగీలకు వ్యాపించే చోట బోగీల మధ్య ఉన్న లింక్‌ను తొలగించారు. దీంతో ఇతర బోగీలకు మంటలు వ్యాపించకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు.

## రుణమాఫీ మంత్రం... సంక్షేమ తంత్రం

అమరావతి, : రానున్న ఎన్నికల కోసం దాదాపు 9 నెలల ముందు మినీ మేనిఫెస్టోను విడుదల చేసి ప్రజల్లోకి దూసుకువెళ్తున్న టీ-డీపీ ఇప్పుడు మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. దసరానాటికి పూర్తి మేనిఫెస్టో విడుదల చేస్తామని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రకటించారు. ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని ఆ పార్టీ అహర్నిశలు శ్రమిస్తోంది.రాజకీయ చాణిక్యుడిగా పేరుగాంచిన చంద్రబాబు తన రాజకీయ చతురతకు పదును పెడుతున్నారు.ఈ క్రమంలోనే మరోసారి ప్రజా ఆకర్షక మేనిఫెస్టోతో అన్నివర్గాల ప్రజలపై వరాలు కురిపించేందుకు కసరత్తు ప్రారంభించారు. భవిషత్తుకు గ్యారెంటీ - పేరిట పార్ట్-1



మేనిఫెస్టోలో చంద్రబాబు అనేక వర్గాల ప్రజలను ఆకర్షించడానికి సూపర్‌సిక్స్ పాలసీలను ప్రకటించారు. వైసీపీ కన్నా రెట్టింపు సంక్షేమం ఇస్తామని చెప్పిన ఆయన ఇప్పుడు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. దీనిలో భాగంగా పార్ట్- 2 మానిఫెస్టో విడుదల చేయాలని భావిస్తున్నట్లు- విశ్వసనీయ సమాచారం. ముఖ్యం గా రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణాల మాఫీపై కీలక ప్రకటన పార్ట్-2 మేనిఫెస్టోలో ఉంటాయని పార్టీ నేతలు చెబుతున్నారు. రైతులకు లక్ష రూపాయల వరకు రుణ మాఫీ, డ్వాక్రా మహిళలకు పెద్ద మొత్తంలో రుణ మాఫీ హామీ ఇచ్చే యోచనలో చంద్రబాబు ఉన్నారని విశ్వసనీయ సమాచారం.అలాగే ఒక వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి మిళితంగా మినీ మేనిఫెస్టో రూపకల్పన చేస్తున్నారు. ఉపాధిని సృష్టించే, రాష్ట్ర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే పథకాలను ప్రకటించడం తో పాటు-,రైతు లు, మహిళలకు వరాలు కురిపించే విధంగా నిర్ణయాలు తీసుకుంటు-న్నారని తెలుస్తోంది. పేదలకు ఆర్థిక ఆసరా,ఆరోగ్య పథకాలు కూడా ఈ మేనిఫెస్టో లో ఉండనున్నాయి. మహానాడు వేదికగా భవిష్యత్‌కు గ్యారంటీ- పేరుతో మినీ మేనిఫెస్టోని చంద్రబాబు ప్రకటించారు. అధికారంలోకి వస్తే ఎలాంటి కార్యక్రమాలు చేపడతామో ప్రజల్లోకి తీసు కెళ్లారు.

## మరో రెండు వందేభారత్ రైళ్లను ప్రారంభించిన మోడీ



గోరఖ్‌పూర్ : ప్రధాని నరేంద్రమోడీ శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో మరో రెండు వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. గోరఖ్‌పూర్ - లక్నో వందేభారత్ ఎక్స్‌ప్రెస్, జోధ్‌పూర్ అహ్మదాబాద్ (సబర్మతి) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి మోడీ ప్రారంభించారు. దీంతో దేశవ్యాప్తంగా వందే భారత్ రైళ్ల సంఖ్య 25కి చేరిందని కేంద్ర ప్రభుత్వ అధికారిక ట్వీట్‌లో పేర్కొంది.కాగా, గోరఖ్‌పూర్ - లక్నో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ బాబా గోరఖ్‌నాథ్, లార్డ్ రామ్, అయోధ్య, నవాబ్స్ నగరాల మీదుగా లక్నోకి కలుపుతుంది. వీటితోపాటు 15వ శతాబ్దపు ఆధ్యాత్మిక కవి కబీర్ పట్టణం, సిద్ధార్థ్‌నగర్, సంత్ కబీర్‌నగర్ వంటి పర్యాటక ప్రదేశాలకు వెళ్లే ప్రయోజనం ఉంది. ఇక జోధ్‌పూర్ -సబర్మతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రాజ్‌పుతానా, అహ్మదాబాద్ నగరాలకు కనెక్టివిటీ ఉంది. ఈ రైలు మార్గంలో పాలి, అబు రోడ్, పాలన్‌పూర్, మెహసానా నగరాలను కలుపుతుంది.

## అర్ధరాత్రి వేళ షిండే, ఫడ్నవీస్ భేటీ..
### అజిత్ పవార్ వర్గం ప్రభుత్వంలో చేరికపై మంతనాలు




ముంబై: మహారాష్ట్ర రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్నది అంతుపట్టడం లేదు. సీఎం ఏక్‌నాథ్ షిండేను డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం అర్ధరాత్రి వేళ కలిశారు. తెల్లవారుజాము 2 గంటల వరకు వారిద్దరూ మంతనాలు సాగించారు. ఎన్సీపీలో తిరుగుబాటు చేసిన అజిత్ పవర్ తన వర్గంతో కలిసి ప్రభుత్వంలో చేరడంపై చర్చించారు. ఈ నేపథ్యంలో అధికారాన్ని పంచుకోవడం, మంత్రివర్గాన్ని విస్తరించడంపై షిండే, ఫడ్నవీస్ మాట్లాడుకున్నట్లు తెలిసింది.కాగా, అజిత్ పవర్ వర్గం ప్రభుత్వంలో చేరడంపై ఏక్‌నాథ్ షిండే వర్గం అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో షిండే, ఫడ్నవీస్ అర్ధరాత్రి వేళ సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకున్నది. అయితే తమ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని షిండే వర్గం తెలిపింది. అలాగే ఏక్‌నాథ్ షిండే సీఎం పదవి నుంచి తప్పుకోవడం లేదని ఆయన వర్గం పేర్కొంది.మరోవైపు మహారాష్ట్ర వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 17 నుంచి ఆగస్ట్ 4 వరకు జరుగనున్నాయి. శుక్రవారం జరిగిన అసెంబ్లీ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తోపాటు ఎన్సీపీకి చెందిన డిప్యూటీ సీఎం అజిత్ పవార్, ఆ పార్టీ నేత ఛగన్ భుజబల్ కూడా బీఏసీ సమావేశంలో పాల్గొన్నారు.కాగా, అజిత్ పవర్‌తో సహా 12 మంది తిరుగుబాటు నేతలపై ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ చర్యలు చేపట్టారు.

## జమ్ముకశ్మీర్‌లో భారీ వర్షాలు..
### అమరనాథ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో గత రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల వరదలు పోటెత్తాయి. దాంతో అమరనాథ్ యాత్రకు శుక్రవారం తాత్కాలిక బ్రేక్ పడింది. భారీ వర్షాలు కురుస్తుండటంతో బల్తాల్, పహల్గాం రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇంత భారీ వర్షంలో పవిత్ర అమరనాథ్ గుహలోకి యాత్రికులు వెళ్లడం కష్టమన్నారు. అందుకే 3,200 మంది యాత్రికులను నున్వాన్ పహల్గామ్ క్యాంపు దగ్గర, 4,000 మంది యాత్రికులను బల్తాల్ క్యాంపు దగ్గర నిలిపివేశామని చెప్పారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత యాత్రను పునఃప్రారంభిస్తామని అధికారులు వెల్లడించారు. కాగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 80 వేల మంది భక్తులు అమరనాథ్ యాత్రను పూర్తి చేసుకున్నారు. అయితే, జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ నెల 8, 9 తేదీల్లో కూడా కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. కాగా, 8వ బ్యాచ్‌కు చెందిన 7,010 మంది యాత్రికులు శుక్రవారం భఘవతి నగర్ బేస్ క్యాంపు నుంచి 247 వాహనాల్లో జమ్ము నుంచి కశ్మీర్ లోయకు బయలుదేరారు.



# నత్త నడకగా సాగుతున్న మెడికల్ కాలేజీ పనులు...



మచిలీపట్నం జూలై 7 ప్రజాపాలన : బిజెపి బందరు నియోజకవర్గ ఇన్చార్జి సోడిశెట్టి బాలాజీ రావు. . బందరు మెడికల్ కాలేజీ పనులు నత్తనడకగా సాగుతున్నాయని బిజెపి బందరు నియోజకవర్గ ఇన్చార్జ్ , ప్రముఖ న్యాయవాది సోడిశెట్టి బాలాజీ రావు అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఈశ్వర్ రెసిడెన్సి హాల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ రావు మాట్లాడుతూ బందరులో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీకి కేంద్ర ప్రభుత్వ వాటాగా రావాల్సిన 60 శాతం నిధుల క్రింద ఇప్పటికే 380 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు నత్తనడకగా సాగడానికి ప్రధాన కారణం ,రాష్ట్ర ప్రభుత్వమే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన 40 శాతం నిధులు సకాలంలో ఇవ్వకపోవడంతో కాలేజీ పనులు నత్తనడకన సాగుతున్నాయని బాలాజీ ఆరోపించారు. బందరు పార్లమెంట్ ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో బిజెపి కేంద్ర నాయకత్వం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి షేర్ కాపిటల్ ఇప్పటికే ఇవ్వకపోవడమే నిర్మాణ పనుల ఆలస్యానికి కారణమని ఆరోపించారు. అలాగే మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ లో పనులు ఆగడానికి కాంట్రాక్ట్ కి ఇవ్వవలసిన 180 కోట్లు ఇవ్వకపోవడమే కారణమని బాలాజీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బందరు అభివృద్ధికి కట్టుబడి ఉందని గొప్పలు, ఉపన్యాసాలు చెప్పడం తప్ప నిధుల కేటాయింపులు చేయడం లేదని ఆక్షేపించారు. అభివృద్ధి ,సంక్షేమం కాంక్షించేది బిజెపి ప్రభుత్వమే అని సోడిశెట్టి బాలాజీ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని, బెల్ కంపెనీ కోసం 30 ఎకరాలు స్థలం ఇమ్మని అడిగామని, బెల్ కంపెనీ కూడా భూమి కొనుగోలు కి అంగీకరించిందని, రాష్ట్రం భూమి కేటాయించకపోవడం వల్ల బెల్ కంపెనీ ఇక్కడి నుంచి తరలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ కంపెనీ ఇక్కడినుండి తరలించడం వల్ల యువత ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు. దాదాపు మూడు వేల మందికి పైగా ఇక్కడ నుండి తరలి వెళ్లిపోవడం నాయకత్వ లోపం కాదా? అని ప్రశ్నించారు.

కామినేని శ్రీనివాసరావు హయాంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు కి పునాదులు పడ్డాయని,అన్నారు. పేదలకు వైద్యం అందించాలని సత్సంకల్పంతో 60% నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. వాస్తవంగా 100% నిధులు రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాలని కూడా అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలో 9 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు , అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగిందని బాలాజీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కరపత్రాల రూపంలో ఇంటింటికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంతం నాగ వెంకట గజేంద్రరావు, చిరువోలు బుచ్చిరాజు, ధూళిపాల శ్రీరామచంద్రమూర్తి, ధనలక్ష్మి, నడకుదిటి నాగ గాయత్రి, రమణ, కే.వి.రామా రావు, ఘంటా సతీష్, సి. హెచ్. పద్మరాజు, అంజనా దేవి,పాండురంగ రావు, బి.జే.వై. ఎం. జిల్లా అధ్యక్షులు రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ

**నరసరావుపేట మండలంలోని పెట్లూరువారి పాలెం గ్రామంలో "రచ్చబండ"**

**20 లక్షల రూపాయలతో ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు శంకుస్థాపన**

**నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**





పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూలై 7 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట మండలంలోని పెట్లూరువారి పాలెం గ్రామంలో సాక్షి న్యూస్ ఛానెల్ వారి ఆధ్వర్యంలో "రచ్చబండ" కార్యక్రమం ప్రభుత్వ అధికారులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుతో కలిసి గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. గోపిరెడ్డి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసరావుపేట నియోజకవర్గంలో చేసిన సంక్షేమ పథకాలు మరియు అనేక అభివృద్ధి కార్యక్రమాలను సంబంధించిన వివరాలును గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సాక్షి న్యూస్ ఛానల్ వారు నిర్వహించిన రచ్చబండ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రజలకు వివరించారు. అదేవిధంగా గ్రామంలో సుమారు 20 లక్షల రూపాయలతో ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంపీపీ శ్రీనివాసరావు , జడ్పీటిసి చిట్టిబాబు , వైస్ ఎంపీపీ వెంకటప్ప రెడ్డి , వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ పెద్దలు, మహిళా అభిమానులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమృత పుట్టినరోజున పేదలకు అన్నదానం




గోకవరం, జూలై 7, ప్రజా పాలన: పుట్టినరోజు వేడుకలను హంగు ఆర్భాటాలు లేకుండా పేదలకు అన్నదానం చేయాలని అటువంటి గొప్ప ఆలోచనతో మద్దాల హేమ తేజ అమృత పలువురు పేదవారికి అన్నదానం చేయడంతో పాటు స్థానిక పోస్ట్ ఆఫీస్ వీధిలో గల బత్తుల సూర్యనారాయణ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, మాజీ సర్పంచ్ బత్తుల శ్రీ లక్ష్మి సమక్షంలో మద్దాల హేమ తేజ అమృత జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మెమోరియల్ ట్రస్ట్ లో ఉన్న వృద్ధులకు అల్పాహారం అందించి వారి చల్లని దీవెనలు ను పొందారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన గోకవరం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మద్దాల బ్రదర్స్ గారాల ముద్దుల కుమార్తె హేమ తేజ అమృత పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యుల సమక్షంలో అన్నయ్యలు భవాని శంకర్, థామస్ మనోహర్, వరుణ్ సత్య తారక్ తేజ లతో కలిసి పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మద్దాల బ్రదర్స్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకల పేరుతో అనవసరమైన వాటికి ఖర్చు చేసి తమ పిల్లలను చెడు త్రోవల్లో నడిపించకుండా తమ పిల్లలకు బాల్య దశ నుంచే సేవభావం నేర్పించాలని ప్రత్యేకంగా బాల్య దశలోనే ఆధ్యాత్మిక కేంద్రాలలో, పేదల మధ్య, నిరాశ్రయుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకొని, అన్నదానం లాంటి సమాజ సేవా కార్యక్రమాల్లో బాల బాలికలను ఆ వాతావరణంలో పెంపొందిస్తే వారి భవిష్యత్తు ఆధ్యాత్మికంగా కూడా ఎదగడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని సీనియర్ జర్నలిస్ట్ మద్దాల బ్రదర్స్ అన్నారు, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్నదానం ద్వారా పేదలకు కడుపు నింపడం ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు, ప్రతి ఒక్క తల్లిదండ్రులు బిడ్డల భవిష్యత్తు పట్టించుకుని పిల్లలను మంచి వాతావరణంలో పెంచాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను విద్యతోపాటు ఆధ్యాత్మికంగా పెంచి వారి భవిష్యత్తును కాపాడుకునే బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని మద్దాల బ్రదర్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దాల తాతారావు, మద్దాల రాంబాబు శ్రీ దేవి, మద్దాల లక్ష్మణరావు అనంతలక్ష్మి, మద్దాల భవాని శంకర్, మద్దాల థామస్ మనోహర్, మద్దాల వరుణ్ సత్య తారక్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# తాను మరణించినా జీవించాడు...

**రోడ్డు ప్రమాదంలో యువకుడి బ్రెయిన్ డెడ్**

**తమ బిడ్డ అవయవాలను దానం చేసిన తల్లిదండ్రులు**


**రోడ్డు మార్గంలో విశాఖకు, విమానంలో హైదరాబాద్‌కు తరలింపు**





జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: అవయవ దానం ద్వారా ఆ యువకుడు సజీవంగా నిలిచాడు. రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ కాగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలతో పోరాడి చివరకు తనువు చాలించాడు. ఆ యువకుడు తల్లిదండ్రులు తమ బిడ్డ అవయవాలను దానం చేసేందుకు ముందుకొచ్చారు. కాకినాడ జిల్లా జగ్గంపేట కు చెందిన మాతా లక్ష్మీ నారాయణ (19) శనివారం జగ్గంపేట–పెద్దాపురం రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే అంబులెన్స్లో కాకినాడ సర్పవరం జంక్షన్ వద్ద ట్రస్ట్ ఆసుపత్రిలో చేర్చగా. బ్రెయిన్ డెడ్ అయిన స్థితిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. తండ్రి వీరభద్రరావు లారీ డ్రైవర్, తల్లి వెంకట సత్యవతి గృహిణి. అంది వచ్చిన కొడుకు ఇలా మృతి చెందడంతో అవయవాలు దానం చేసేందుకు సిద్ధమయ్యారు. వారి విజ్ఞప్తి మేరకు ట్రస్ట్ ఆసుపత్రి వైద్యులు గురువారం మధ్యాహ్నం యువకుడి కళ్ళు, కిడ్నీ, లివర్, ఊపిరితిత్తులను గ్రీన్ చానల్ ద్వారా సాయంత్రం 5 గంటలకు రాజమహేంద్రవరం మధురపూడి ఎయిర్ కోర్టుకు తరలించారు. అక్కడి నుంచి సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రికి పంపారు, లివర్ ను వైజాగ్ కిమ్స్ ఐకాన్ కు, రెండు కిడ్నీలలో ఒకటి ట్రస్ట్ ఆసుపత్రుల్లోని రోగికి, మరొకటి వైజాగ్ కేర్ ఆస్పత్రికి తరలించారు, రెండు కళ్ళను స్థానికంగా ఉన్న ఐ బ్యాంకుకు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కళ్యాణ్ కృష్ణ, డైరెక్టర్ రామకృష్ణులు మీడియాతో మాట్లాడారు, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సహకారంతో గ్రీన్ చానల్ ద్వారా రాజమహేంద్రవరం మధురపూడి ఎయిర్ పోర్టుకు, విశాఖపట్నానికి అవయవాలను తరలించినట్టు తెలిపారు అవయవాలను దానం చేసిన యువకుడి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఓ యస్ జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూలై 7 : ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ నందు ఉన్న స్వచంద సమస్త అయిన ఓ ఎస్ జీ ఫౌండేషన్ రెండోవ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 9 వా తేదీన ఆదివారం బోయిపాలెం ఇండియన్ బ్యాంక్ వద్ద మెగా రక్తదాన శిబిరం మరియు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు అలాగే రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రమాద బీమా పథకం కింద రెండు లక్షలు అలాగే మరణిస్తే మూడు లక్షల వరకు ఇన్సూరెన్స్ ఇస్తున్నారు దిని కోసం రక్త దాతలు తమ ఆధార్ కార్డు తప్పని సరిగా తీసుకురావాలి అదేవిధంగా గ్రామస్థులకు డాక్టర్ల చే బీపి షుగర్ చెకప్ చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుంది అని ఫౌండేషన్ సభ్యులు వెల్లడిస్తూ ఇప్పటి వరకు 30 రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసే 1800 యూనిట్ల రక్తం సేకరించి తలసేమియా, సికిల్సేమియా,కాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారికి ప్రమాదం జరిగిన వారికి గుండె సంభందిత వ్యాధితో బాధపడుతున్న వారికి బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో శుద్ది చేసి అందిస్తున్న మీము క్యాంప్ పెట్టినప్పుడు శ్వచందగ ముందుకు వచ్చి రక్తదానం చేస్తున్న రక్తదతలకు మా ఓ ఎస్ జీ ఫౌండేషన్ ద్వారా పాదాభివందనం చేస్తున్న గుడికి వెళ్లి దండం పెడితే కన పడతాడో లేదో తెలీదు కని రక్తం కావాలి అక్కడ ప్రాణం నిలుస్తుంది అంటే మాత్రం క్షణం కూడా ఆలోచించకుండా వెళ్ళడం మా రక్త దాతలు నైజం అని ఓ ఎస్ జీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శివ దలాయి పేర్కొన్నారు..

# దేవుడు మాన్యం కూడా వదలని కబ్జాదారులు





పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 7 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లాలో కలెక్టర్ , ఆర్డీవో లు ఉన్న నరసరావుపేటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవుడు మాన్యం ను కూడా వదలకుండా కబ్జా లు చేస్తున్నారని, ఎక్కడ స్థలం కనబడితే ఆ స్థలాన్ని వైసీపీ నాయకులు కబ్జా చేసి వ్యాపారం చేస్తున్నారని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. శుక్రవారం గుంటూరు రోడ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ చదరవాడ అరవింద బాబు మాట్లాడుతూ నరసరావుపేటలో ఎక్కడ చూసినా వైసిపి నాయకులు దౌర్జన్యాలు దోపిడీ చేస్తున్నారని అన్నారు. మండల పరిధిలోని ములకలురు గ్రామంలో 4. 25 సెంట్లు దేవుడు మాన్యం కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా చిలకలూరిపేట రోడ్ లో 10 కోట్ల ఖరీదు చేసే రెండు ఎకరాల డీకే పట్టా పొలాన్ని దొంగ రిజిస్ట్రేషన్ చేపించి ప్లాట్లు వేసి అమ్మారని అన్నారు. పలనాడు జిల్లాలో కలెక్టర్, ఆర్డిఓ ఉన్న వైసీపీ నాయకులు కబ్జాలు మాత్రం ఆపడం లేదని అన్నారు. ములకలూరు దేవుడు మాన్యం 4.25, చిలకలూరిపేట రెండు ఎకరాల స్థలం విషయంలోనూ దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కోటి సుబ్బారావు కడియాల రమేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సగం మంది ఉపాధ్యాయులకు జీతాలు లేవు....

మచిలీపట్నం జూలై 7 ప్రజాపాలన :జూన్ 2023 లో జరిగిన రీఎపోర్షన్, బదిలీలు, పదోన్నతులలో రాష్ట్రంలో గల అన్ని పాఠశాలల్లో ఎక్కువ సంఖ్యలో పాఠశాలల కేడర్ స్ట్రెంత్ మారిన విషయము విధితమే. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్, ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు విద్యాశాఖ మంత్రి, కమీషనర్, జేడీ సర్వీసెస్ ల దృష్టికి తేవడం జరిగిందన్నారు .నేటి వరకు క్యాడర్ స్ట్రెంత్ లో మార్పులు జరగలేదు. ఈమధ్య నూతనంగా మంజూరు చేసిన ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయుల కేడర్ స్ట్రెంత్ కు సంబంధించి కమిషనర్ వారి ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉన్నదన్నారు. మిగిలిన క్యాడర్లకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ ఆమోదం తెలిపాలన్నారు.మొత్తానికి హెచ్ ఓ డి గా గా కమీషనర్ మార్పులు జరిగిన క్యాడర్ స్ట్రెంత్ వివరాలను డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ, సి ఎఫ్ ఎం ఎస్ కి సమర్పిస్తూ తంబు వేయాల్సి ఉంటుంది. మొన్న మంత్రి వర్యుల సమక్షంలో జరిగిన సమావేశంలో క్యాడర్ స్ట్రెంత్, జీతాల మంజూరు విషయంపై ప్రాతినిధ్యం చేయగా చర్చ జరిగినట్టు తెలిపారు. ఆనాటికి 8 జిల్లాల నుండి క్యాడర్ స్ట్రెంత్ వివరాలు సి ఎస్ ఈ కి చేరలేదని , మొత్తం ప్రక్రియ పూర్తి కావడానికి నెల సమయం పడుతుంది అని రాష్ట్ర ఉన్నతాధికారులు తెల్పారన్నారు. ఐతే విద్యాశాఖ మంత్రి జోక్యం చేసుకుని అధిక సిబ్బందినైనా నియమించి త్వరలో ఉపాధ్యాయుల జీతాల ప్రక్రియ పూర్తి చేసి ఉపాధ్యాయులు, హెచ్ఎం లు, ఎంఈఓ లకు త్వరగా జీతాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెలలో 6వ తేదీ నుండి 16 వరకు సప్లిమెంటరీ బిల్ సబ్మిషన్ కు అవకాశం ఉంటుంది.ఆ మధ్య తేదీల్లో టెక్నికల్ ప్రాసెస్ పూర్తి అయ్యి జీతాలు మంజూరు అగుటకు ఏపీటీఎఫ్ కృషి చేస్తోందని ఏపీ టిఎఫ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు జి హృదయ రాజు, ప్రధాన కార్యదర్శి ఎస్ చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారని, ఏపీటిఎఫ్ జిల్లా కార్యవర్గం తెలియజేసింది.

## విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ఆర్గనైజేషనల్ అప్పాయింట్ మెంట్


BHARATHIYA JANATHA PARTY
P.V.V. PRASADA RAO B.A
BJP VISAKHA ZILLA KISANA MORCHA PRESIDENT
Organizational Appointment

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూలై 7: విశాఖ జిల్లా బిజెపి కార్యాలయంలో విశాఖ జిల్లా బిజెపి అధ్యక్షులు మేడ పాటి రవీందర్ రెడ్డి సూచనల మేరకు,విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్,ఈ నియామక పత్రాన్ని అందజేశారు. విశాఖ జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులుగా:- పొట్నూరు వెంకట కృష్ణారావు,సారిక ప్రకాశ్, గోకడ మహేష్,ఎస్.వి.సి.హెచ్. రాజు (గొట్టి ముక్కల),ప్రధాన కార్యదర్శులుగా:- లెంక శ్రీరామ్, కనకల పాపరావు,కార్యదర్శులుగా:- కడగల్ల పేర రాజు,బుత్తల రాజు, పాచి అప్పల నాయుడు,కాల కాసులు,ట్రెజరర్:- కోటగిరి సీత రామ స్వామి, సోషల్ మీడియా కన్వీనర్ గా:- వాడ మొదల పురుషోత్తమరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మాకు విశాఖ జిల్లా కిసాన్ మోర్చ లో అవకాశం కల్పించిన, విశాఖ జిల్లా అధ్యక్షులు మేడ పాటి రవీంద్ర రెడ్డి గారికి, విశాఖ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ గారికి,కిసాన్ మోర్చ ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్ పాకల పాటి రవి రాజు గారికి, ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా పి.వి.వి.ప్రసాద రావు పట్నాయక్ మాట్లాడుతూ విశాఖ జిల్లా కిసాన్ మోర్చ 24 మందితో పూర్తిగా కమిటీ వేయడం జరిగిందని.విశాఖ జిల్లాలో కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో విశాఖ జిల్లాలో అన్ని మండలాల్లో బిజేపి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు జరిగే విధంగా మేమందరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## డ్రైనేజి నిర్మాణ పనులను పరిశీలించిన సామినేని వెంకట కృష్ణ ప్రసాద్



జగ్గయ్యపేట జులై 7 ప్రజాపాలన ప్రతినిధి పట్టణపరి ధిలో తొర్రగుంటపాలెం నందు నూతనంగా నిర్మించబో తున్న డ్రైనేజ్ నిర్మాణ పనులు మరియు 10 కోట్ల రూ పాయలతో ఊర చెరువు అభివృద్ధి పనులను,చెరువు బజార్ నందు నూతనంగా నిర్మించే బ్రిడ్జి నిర్మాణ పను లను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు తో కలిసి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యు వజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బా బు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డు తూ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కృషితో పట్టణంలోని అన్ని వార్డులలో అవసరమైన చోట్ల రో డ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగు తుంది అని అన్నారు,జిల్లాలోనే ఎక్కడా లేనివిధంగా ఊర చెరువును అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా తాగునీరు,పారిశుధ్యం వీధిలైట్లు తదిత ర మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పట్టణ అభివృద్ధి ద్యేయంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభా కర్,జిల్లా ఉపాధ్యక్షులు కుంచపు నారాయణ,నా య కులు తన్నీరు నాగేంద్ర,బోల్ల శ్రీనివాస్, పాటి సాంబ,కా సర్ల బాలస్వామి తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్రకు మద్దతుగా తరలి వెళ్లిన పసుపు సైన్యం



నందిగామ జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి: నెల్లూరులో కొనసాగుతున్న నారా లోకేష్ పాదయాత్రకు మద్దతు గా నందిగామ నియోజకవర్గ నుంచి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు భారీగా తరలి వెళ్లారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని పొక్కునూరు చింతలపాడు గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమాలకి ముఖ్యఅతిథిగా ఎమ్మె ల్యే మొండితోక జగన్మోహన్ రావు హాజరై అర్జీదారుల కు సంబంధిత ధ్రువపత్రాలను అందజేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలకు అవసరమైన ధ్రువపత్రాల కోసం ఇటువంటి ఇబ్బందులు పడకూడ దనే ఆలోచనతోనే ఉద్యమంలా జగనన్న సురక్ష అమ లు చేస్తున్నామన్నారుఈ కార్యక్రమాల్లో కొమ్మినేని మ హేంద్ర, కటుకూరి వెంకటరత్నం, షేక్ జానీ శ్రీను,కందు ల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు .

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ మరుముడి విక్టర్ ప్రసాద్



పల్నాడు జిల్లా రూరల్. నరసరావుపేట. జూలై 7 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా గుత్తికొండ ప్రాంతంలో కొన్ని రోజుల కిందత గ్రామానికి చెందిన దార్ల నరసింహారావును పెట్రోల్ పోసి సజీవదహనం చేయడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నట్లు ఎస్సీ కమిషన్ చైర్మన్ మరుముడి విక్టర్ ప్రసాద్ తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆయన గురువారం పరామర్శించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఘటనకు సంబంధించిన వివరాలను బాధిత కుటుంబాన్ని అడిగి పోలీసులు తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి , మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్ , దళిత నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'మార్నింగ్ టీ విత్ నల్లపాటి'

**భవన నిర్మాణ కార్మికులకు నల్లపాటి రాము భరోసా**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 7 (ప్రజాపాలన ప్రతినిధి.): వైసీపీ ప్రభుత్వ పాలనలో భవన నిర్మాణ రంగ కార్మికుల జీవితాలు కుదేలయ్యాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) ఆగ్రహం వ్యక్తం చేసారు. నరసరావుపేట పట్టణంలోని మల్లమ్మ సెంటర్ వద్ద శుక్రవారం ఉదయం 'మార్నింగ్ టీ విత్ నల్లపాటి' కార్యక్రమంలో భాగంగా ప్రజల్ని కలిసిన సందర్భంలో భవన నిర్మాణ కార్మికులు నల్లపాటి రాము వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. సిమెంట్, ఇసుక ధరలు పెరిగిపోవడం వలన తమకు పనులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. దీని కారణంగా సంపాదన తక్కువైందని, నిత్యవసర వస్తువుల ధరలు చూస్తే ఆకాశాన్నంటుతున్నాయని, ఈ పరిస్థితుల్లో రోజు గడవడమే గగనంగా మారిందని తెలిపారు. ప్రభుత్వం అమ్మే కల్తీ మద్యం వల్ల తమ ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని, అరకొర పనులతో తమ జీవితాలు అధ్వాన్నంగా మారాయంటూ వైసీపీ ప్రభుత్వ పాలనపై భవన నిర్మాణ కార్మికులు దుమ్మెత్తిపోసారు. అనంతరం నల్లపాటి రాము మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి నియంత పాలనలో భవన నిర్మాణ రంగం కుదేలయ్యిందని, దానిపై ఆధారపడ్డ కార్మికుల జీవితాలు దయనీయంగా మారడం ఎంతో బాధాకరమన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల జీవితాలు మెరుగయ్యే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా ప్రజలందరికీ తెలుగుదేశంపార్టీ ఇస్తున్న భరోసా గురించి వారికి వివరించారు. అనంతరం టీ స్టాల్ వద్ద నల్లపాటి రాము స్వయంగా కార్మికులందరికీ టీ అందజేసారు. ఏ కష్టమొచ్చినా తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందనే నమ్మకాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు యర్రమసు ప్రసాద్, కూరపాటి శ్రీనివాసరావు, జవాజి హరిబాబు, అడుసుమల్లి అప్పారావు, యర్రం వెంకటేశ్వరులు, ఇండమూరి శ్రీనివాసరావు, మెడబలిమి నవీన్ కుమార్, రాయుడు సాంబశివరావు, గుంజి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి.. స్మార్ట్ మీటర్లను ఎత్తివేయాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 7 (ప్రజా పాలన ప్రతినిధి.) పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో ధర్నా చౌక్ నందు రాష్ట్రంలో అధిక విద్యుత్ ధరలు తగ్గించాలని జై భీమ్ భారత్ పార్టీ నరసరావుపేట అసెంబ్లీ అభ్యర్థి డా గోదా జాన్ పాల్ పాల్గొన్నారు. మాల మహానాడు నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు వుస్తెల జయ రావు అధ్యక్షతన మాల మహానాడు పల్నాడు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గోదాబాల పట్టణ సెక్రటరీ మెడ బలిమి సాంబశివ,గేరపాటి మోహన్, కాళ్ళంగి శ్యామ్ బాబు,మక్కేన సుబ్బారావు,జంగా సుగుణ, చావ బాబు,దావులూరి ప్రదీప్, కోపురి దాసు తదితరులు శుక్రవారం రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ ఈ దీక్ష శిబిరం 10 వ తేదీ వరకు కొనసాగుతుందని రోజుకి ఒక సంఘం దీక్షల్లో పాల్గొంటారని అని చివరి రోజు కలెక్టర్ కార్యాలయం నకు వెళ్లి మెమొరాండం ఇవ్వటం జరుగుతుందని అధిక విద్యుత్ ధరలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు ఎత్తివేయాలని లేని పక్షంలో ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు . ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ ప్రారంభించగా వారికి మద్దతుగా ఎస్సీ ఎస్టీ బిసి ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు పోనుగుబాటి పూర్ణచంద్రరావు, పిడిఎం నల్లపాటి రామారావు, , వై వి , సి ఐ టి యు సిలార్, రెడ్ బాషా,జనజాగృతి మహిళా సంఘం పిడతల రమాదేవి, ఎం ఐ ఎం కరిముల్లా, మాల మహానాడు సత్తెనపల్లి నియోజకవర్గ అద్యక్షులు గుంటూరు ఆశీర్వాదం,పట్టణ అద్యక్షులు కూచిపూడి జాన్ బాబు,వినుకొండ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు కీర్తి పాటి వెంకటేశ్వర్లు,వర్కింగ్ అధ్యక్షులు గుడిపూడి వి సి కె పార్టీ చిలకలూరిపేట ఇంచార్జీ వంజా ముత్తయ్య ఏడురత్నం ,మస్తాన్వలి, జిఏఎస్ వెంకటస్వామి,రుద్రపాటి విజయ్,బోరుగడ్డ వెంకటరావు, ఎమ్మార్పీఎస్ నరసరావుపేట ఇంచార్జీ మక్కెన పుట్టయ్య లు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న 7 మంది అరెస్ట్.. 54 కేజీల గంజాయి స్వాధీనం



గోకవరం , జూలై 7. ప్రజాపాలన ప్రతినిధి: గంజాయి అక్రమ రవాణ జరుగుతుందని పోలీసులకు రాబడిన పక్కా సమాచారం అందడంతో నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా రవాణా చేస్తున్న 54 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న సంఘటన గురువారం గోకవరం మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి గోకవరం ఎస్సై శివ నాగబాబు కథనం ప్రకారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రజని ఆదేశాల మేరకు నార్త్ జోన్ డిఎస్పి కదలి వెంకటేశ్వరరావు , కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ జీ ఉమామహేశ్వర రావు పర్యవేక్షణలో గోకవరం ఎస్సై శివ నాగబాబు గంజాయి అక్రమ రవాణా జరుగుతుందని రాబడిన పక్కా సమాచారంతో గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రామన్నపాలెం గ్రామ శివారున నిఘా ఏర్పాటు చేశారు. రంపచోడవరం నుండి గోకవరం రోడ్డు పై నిందితులు పల్సర్ , స్ప్లెండర్, షైన్ మోటార్ సైకిల్ వాహనంలలో గంజాయిని తరలించడానికి ప్రయత్నిస్తుండగా వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి తహసీల్దార్ , విఆర్ఓ ల సమక్షంలో 3 ప్లాస్టిక్ సంచుల్లో ఉన్న సుమారు 54 కేజీల గంజాయిని (గంజాయి విలువ సుమారు రూ 1,62,000), 3 వాహనములను ,4 సెల్ ఫోన్లను , 2500 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఒక మైనర్ అబ్బాయితో పాటు మారేడుమిల్లి మండలం వేటుకూరు గ్రామానికి చెందిన కశింకోట అనిల్ కుమార్, వై రామవరం మండలం బచ్చులూరు గ్రామానికి చెందిన కాకూరి చిన్నా రెడ్డి, రాజమహేంద్రవరం ఇన్నిస్ పేటకు చెందిన కమ్మకట్ల అశోక్ కుమార్, కడియం మండలం బుర్రిలంక గ్రామానికి చెందిన అన్నందేవర మోహన్ శివ శంకర్ . శివ, తుపాటి సాయి రామ్, మన్నే రామకృష్ణ . రాములను అరెస్టు చేసి నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఇదే కేసులో మరో ఐదుగురు నిందితులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వారిని అరెస్ట్ చేయాల్సివుందన్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్పీ , అడిషనల్ ఎస్పీ అభినందించడం జరిగిందని ఎస్సై శివ నాగబాబు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో ప్రారంభమైన గుమ్మళ్ళదొడ్డి వేగుళ్ళమ్మ జాతర మహోత్సవాలు

**బోనమెత్తిన ఆడపడుచులు. జెడ్పిటిసి శ్రీరంగ. ఎంపిపి. శ్రీవల్లి. ఎంపిటిసి సత్యవతి**



గోకవరం, జూలై 7 ప్రజాపాలన: గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డిలో గ్రామ దేవత వేగుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతరలో భాగంగా గ్రామంలోని మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామంలోని మహిళలంతా బోనాలను అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వాటితో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించి, అనంతరం అమ్మవారికి సమర్పించారు. గోకవరం జడ్పీటీసీ సభ్యురాలు దాసరి శ్రీరంగ, ఎంపీపీ సభ్యురాలు సుంకర శ్రీవల్లీ, ఎం పి టి సి సభ్యురాలు కోట సత్యవతి తదితరులు అమ్మవారి బోనాల ఊరేగింపులో పాల్గొని, బోనమెత్తారు. సీనియర్ నాయకులు దాసరి తమ్మన్న దొర, సుంకర వీరబాబు, ఎంపీటీసీ కోట సత్యవతి, స్థానిక నాయకులు అబ్బిరెడ్డి రాంభద్రం, కోట పెద సూరిబాబు, ఆర్ ఎం పి డాక్టర్ చిన్ని తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భారీ ఊరేగింపు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం నుండి గ్రామంలో ప్రధాన వీధుల్లో భారీ ఊరేగింపుగా గ్రామోత్సవం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు పాల్గొననున్నట్లు తెలిపారు.

## నరసరావుపేట ట్రాఫిక్ సిఐ గా ఎం రాంబాబు



పల్నాడు జిల్లా. (క్రైమ్ రిపోర్టర్) నరసరావుపేట. జూలై 7 (ప్రజాపాలన ప్రతినిధి)పల్నాడు జిల్లాకు బదిలీపై వచ్చి, నరసరావుపేట ట్రాఫిక్ సిఐ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఇన్స్పెక్టర్ యం. రాంబాబు పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి ఐపిఎస్ ని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసినారు. సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని, నరసరావుపేట పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించాలని, పట్టణంలో ట్రాఫిక్ వ్యవస్థ ను మార్చడానికి పాటుపడాలని, పట్టణంలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని , ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండే విధంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్ రెడ్డి సూచించారు. నూతన ట్రాఫిక్ సిఐ గా నియమితులైన రాంబాబు 2009 లో ఎస్సైగా సర్వీస్ ప్రారంభించి గుంటూరు రూరల్ జిల్లాలో ఎస్సైగా పనిచేశారు. అనంతరం సీఐగా ప్రమోషన్ పొంది సిఐడి లోను మరియు త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
— డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 08, జులై 2023

# వర్తమానానికి చరిత్ర వెలుగులు

ఒకఅధ్యయన అంశంగా చరిత్ర ఇప్పుడు ప్రభుత్వాల చేతుల్లో ఒక విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. మతవిద్వేషాల్ని రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనాలు సాధించుకోవడంకోసం ఒకవైపు దానిని పావుగా వాడుకుంటుంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్య మోజులోపడి అది 'పనిముట్టు'గా పనికిరాదని పక్కనపడెయ్యాలని చూస్తున్నది. అందులోనూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తన భావజాల ప్రతిఫలనంగా భావిస్తూ రూపొందించిన జాతీయ విద్యావిధానం-2020 (జావివి 2020)ని అమలుచేసే క్రమంలో భాగంగానే ఈ నిర్లక్ష్యం వ్యక్తం కావడం మరీ విచిత్రం.జావివి 2020 అమలుకు అడుగులు వేసిన తొలి ఐదారు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. ఈ నూతన విద్యావిధానం ప్రతిపాదించిన మార్పుల్లో 10o2గా ఉన్న కరిక్యులమ్ చట్రాన్ని 5o3o3o4గా మార్చడం ముఖ్యమైంది. దీనిలో బిడ్డ జన్మించిన మూడేళ్ల తర్వాత మొదటి మూడేళ్ల పాటు ప్రి స్కూల్ (అంగన్ వాడి) ఉంటుంది. తర్వాత రెండేళ్లు మొదటి, రెండవ తరగతులు ఉంటాయి. ఈ ఐదేళ్ల చదువునూ ఫౌండేషనల్ విభాగం అన్నారు. తర్వాత ప్రిపరేటరీ విభాగంలో మూడు, నాలుగు, ఐదు తరగతులు ఉంటాయి. ఆరు, ఏడు, ఎనిమిది తరగతులు మిడిల్ విభాగం క్రిందికి వస్తాయి. ఇక తొమ్మిది, పది, పదకొండు, పన్నెండు తరగతులు సెకండరీ విభాగం. ఇందులో తొమ్మిది, పది తరగతులు మొదటి దశ కాగా పదకొండు, పన్నెండు తరగతులు రెండవదశగా ఉంటాయి. ఇప్పటిదాకా పాఠశాల, విశ్వవిద్యాలయ విద్యల మధ్య అనుసంధానంగా ఉన్న ఇంటర్మీడియెట్ (ఈ మాటకు రెండిటి మధ్య సంధానకర్త అనే అర్థం) రద్దయి పది, పదకొండు తరగతులుగా పాఠశాల విద్యలో చేర్చబడడం జావివి 2020లో ప్రతిపాదింపబడిన కీలకమైన మార్పు. ఈ చివరి విభాగాన్ని అమలుపరచడంలో రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో చరిత్ర అధ్యయన అంశంగా తొలగింపబడడమే ప్రస్తుత చర్చనీయాంశం. 2022లో ప్రతి మండలానికి బాలికలకోసం ఒక ప్రత్యేక ప్రభుత్వ జూనియర్ కళాశాలను స్థాపించాలని సత్సంకల్పం తీసుకున్న ప్రభుత్వం అందుకు 292 మండలాలను గుర్తించి అక్కడ ఉన్న ఉన్నత పాఠశాలల్ని నూతన విద్యావిధానానికి అనుగుణంగా 'ఉన్నత పాఠశాల ప్లస్' (%ఎఱస్త్రష్ట్ర రాఎష్ట్రశీశీశ్రీ ్రాశ్రీబం%)గా ఉన్నతీకరిస్తూ ఆదేశాలు జారీచేసింది, అయితే ఆ పాఠశాలలకు యంపిసి, బైపిసి, సియిసి కోర్సుల్ని మంజూరుచేసింది కానీ చరిత్ర ప్రధాన అంశంగా ఉన్న హెచ్‌యిసి కోర్సును మంజూరుచెయ్యలేదు. అందునా, గ్రామీణ ప్రాంతాలలో సాంఘికంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు, మరీ ముఖ్యంగా ఆడపిల్లలు అధికంగా చదువుకునే చరిత్ర గ్రూపును గ్రామీణ ప్రాంత విద్యాలయాలనుంచే, మరీ ముఖ్యంగా బాలికల పాఠశాలల నుంచే తొలగించడం ఒక విపరిణామం.చరిత్ర బోధించే జూనియర్ లెక్చరర్ల పరిస్థితులు బాధాకరంగా ఉన్నాయి. దాదాపు వందమంది అధ్యాపకులు చరిత్ర/పౌరశాస్త్రం కంబైన్డ్ పోస్టులలో పనిచెయ్యవలసి రావడంవల్ల రెండు అధ్యయన అంశాల్ని బోధిస్తూ తీవ్రమైన పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. తనది కాని అధ్యయన అంశాన్ని బోధించవలసి వస్తుండడంవల్ల అనేక సందర్భాలలో తనదైన అధ్యయన అంశానికి న్యాయం చెయ్యలేకపోతున్నారు. చరిత్ర గ్రూపులో చేరే విద్యార్థుల సంఖ్య నానాటికీ తగ్గిపోతుండడం వీరి అస్తిత్వాన్ని దినదిన గండం చేస్తున్నది. విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి తమ ఉద్యోగమే ప్రశ్నార్థకమౌతున్న సందర్భంలో విద్యార్థుల్ని వెతికి తెచ్చుకుని చేర్పించుకుని తమ ఉద్యోగాల్ని కాపాడుకోవలసిన బాధ్యత వారిపైనే పడుతున్నది. తమ పోస్టుల్ని రక్షించుకోవడానికి ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లకే ఈ పరిస్థితి తప్పకపోగా ప్రైవేటు అన్ ఏయిడెడ్ కళాశాలల జూనియర్ అధ్యాపకుల పరిస్థితి మరీ విచారకరంగా ఉంది. చరిత్ర గ్రూపులో విద్యార్థులు తగినంతమంది చేరకపోతే వారి ఉద్యోగం ఊడిందన్నమాటే! ఇది దాదాపుగా మూడు దశాబ్దాలుగా శాస్త్ర సాంకేతిక విద్య పట్ల దేశంలో ముఖ్యంగా ఆంధ్రదేశంలో పెరిగిపోయిన వ్యామోహం కొన్ని అధ్యయన అంశాలు ఉద్యోగమూ డబ్బు సంపాదించగలిగినవనీ, కొన్ని అందుకు పనికిరానివనే సృష్టించబడి పోషించబడిన భావన పర్యవసానం.ఒకవైపు జావివి 2020 పెద్దపెద్ద మాటలతో చరిత్రనూ సంస్కృతినీ వారసత్వాన్ని నిలబెట్టుకోవడాన్ని ప్రధానలక్ష్యాలలో ఒకటిగా చెప్పుకుంటుంటే మరోవైపు రాష్ట్రంలో దాని అమలులో అది విస్మరింపబడడం చిత్తశుద్ధి లేకపోవడమే. దేశం అభివృద్ధి సాధించడానికీ, సమత్వమూ, న్యాయమూ కలిగిన సమాజాన్ని నిర్మించడానికీ, అత్యున్నతస్థాయి మానవ శక్తిసామర్థ్యాల్ని సమకూర్చుకోవడానికి విద్య మౌలిక సాధనం అంటూ ప్రారంభమౌతుంది జావివి 2020. నాణ్యత కలిగిన విద్యను అందరికీ అందించగలగడమే భారతదేశం సాధిస్తున్న ఆర్థిక అభివృద్ధికి, సామాజిక న్యాయానికి, సాంఘిక సమానత్వానికీ, సాంకేతిక ప్రగతికీ, జాతీయ సమగ్రతకు, సంస్కృతీ పరిరక్షణకు కీలకం అవుతున్నది అనికూడా ప్రారంభంలోనే అంటుంది ఈ విధానపత్రం. జావివి మొదటిపేజీ నాల్గవ పేరాగ్రాఫ్‌లో విద్యార్థి సమగ్ర వికాసానికి గణితం, విజ్ఞానశాస్త్రాలతో కళలు, సాహిత్యం, సామాజికశాస్త్రాల అవసరం ఎంతైనా ఉంది అని కూడా చెప్పుకుంది.'సమత్వమూ, న్యాయమూ కలిగిన సమాజాన్ని' నిర్మించడం చరిత్ర వంటి సామాజికశాస్త్రాలు లేకుండా కేవలం భౌతిక విజ్ఞాన శాస్త్రాలవల్ల అవుతుందా? అప్పుడది శరీరం ఎదిగి చైతన్యం వికసించని మనిషిలాంటిది కాదా? జాతీయ సమగ్రత, సంస్కృతీ పరిరక్షణ మూలాలు చరిత్రలో ఉంటాయా, గణితంలో ఉంటాయా? ఆ గణితమైనా తన మూలాలకోసం చరిత్రలోకి చూడకుండా తనకు తానుగా నిలబడగలదా? విద్యార్థి పరిపూర్ణ వికాసానికి సామాజికశాస్త్రాలు ఎంతో అవసరం అని జావివి 2020 ఘోషిస్తుంటే చరిత్రను తొలగించి జావివిని అమలుపరిచామని చెప్పడం ఏ రకమైన అమలు అవుతుందీ?రెండేళ్ల క్రితం చరిత్రను అధ్యయన అంశంగా రక్షించుకోవడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ హిస్టరీ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఏర్పడింది. ఇది ప్రభుత్వ, ఎయిడెడ్, యంటియస్, కాంట్రాక్ట్, పార్ట్ టైం, గెస్ట్, అన్ ఎయిడెడ్ లెక్చరర్ల ఉమ్మడి సంఘం. ఇది ఆర్థిక వ్యక్తిగత, ఉద్యోగ సంబంధ ప్రయోజనాలకోసం పోరాడదు. దీని ఉమ్మడి లక్ష్యం చరిత్రను కాపాడుకోవడం ఒక్కటే. ఇటువంటి లక్ష్యంతో ఒక సంఘం రాష్ట్రంలోనే కాదు దేశంలోనే ఇంతకుముందు ఏర్పడినట్లు ఈ వ్యాసకర్త వినలేదు.పోటీ పరీక్షలలో చరిత్రకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా అన్ని కోర్సులకు చరిత్రను విధాయక అంశంచేయాలని, కంబైన్డ్ పోస్ట్ లను విడగొట్టాలనీ, సైన్సు కోర్సులకు ఉన్నట్టు చారిత్రక పర్యటన వంటి ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని తద్వారా చరిత్రను నిలబెట్టవచ్చునని ప్రభుత్వానికి ఈ సంఘం వినయంగా విజ్ఞప్తి చేస్తున్నది. అయితే అది మాత్రమే సరిపోదు. బలహీన వర్గాలకు ప్రోత్సాహకాలిచ్చినట్లు, చరిత్ర చదివే విద్యార్థులకు ప్రత్యేక ఉపకార వేతనాలు ఇవ్వాలి. కనీసం సామాజిక శాస్త్రాలను అభ్యసించే విద్యార్థులందరికీ చరిత్రను తప్పనిసరి అంశం చెయ్యాలి. చారిత్రక పురావస్తు అవశేషాల పరిరక్షణ దృక్పథాన్ని పెంపుచేయడం ద్వారా చరిత్ర అధ్యయనం పట్ల ఆసక్తి రేకెత్తించాలి, పర్యాటకశాఖను అభివృద్ధి చేసి చరిత్ర, పురావస్తు శాస్త్రాలను అభ్యసించిన విద్యార్థుల ఉద్యోగ అవకాశాలను పెంచాలి.

# ప్రభుత్వాల నిర్లక్ష్యం - పోరు బాటలో అంగన్‌వాడీలు

దేశవ్యాప్తంగా 13. 6 లక్షల అంగన్వాడీ సెంటర్లో 26 లక్షల మంది అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు 10 కోట్ల మంది లబ్ధిదారులకు అనునిత్యం సేవలు అందిస్తున్నారు. ఇలాంటి కీలకమైన బాధ్యతలు నిర్వహించే అంగన్వాడీలకి ఉద్యోగ భద్రత కరువాయె. దేశ భవిష్యత్తును నిర్దేశించేటటువంటి పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అనుబంధ పోషకాహారం అందించడం, ఆరోగ్య సలహాలిచ్చి, పిల్లల్ని బడికి అలవాటు చేసే లక్ష్యంతో ఐసిడిఎస్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ లక్ష్య సాధనలో అంగన్వాడీల కృషి అమోఘం. ప్రభుత్వ పథకాలు అమలు వివిధ రకాల సర్వేల్లో వీరిదే కీలక పాత్ర. దేశవ్యాప్తంగా 13. 6 లక్షల అంగన్వాడీ సెంటర్లో 26 లక్షల మంది అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు 10 కోట్ల మంది లబ్ధిదారులకు అనునిత్యం సేవలు అందిస్తున్నారు. ఇలాంటి కీలకమైన బాధ్యతలు నిర్వహించే అంగన్వాడీలకి ఉద్యోగ భద్రత కరువాయె. ఈ పరిస్థితుల్లో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆలిండియా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 10, 11 తేదీలలో 36 గంటల పాటు ఏకబిగిన ధర్నా చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఒక అంచనా ప్రకారం ప్రపంచంలో 80 శాతం బాలలు కటిక దారిద్ర్యంలో మగ్గుతున్నారు. యునిసెఫ్ నివేదిక ప్రకారం ప్రతి వెయ్యి మంది జనాభాకు 122 మంది బాల్య దశలోనే చనిపోతున్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి ప్రభావం బాలల భవిష్యత్తుపై తీవ్రంగా చూపుతున్నది. ప్రపంచ ఆరోగ్య నివేదిక ప్రకారం రెండున్నర కోట్ల మంది బిడ్డలు పుడితే వారిలో సుమారు 13 లక్షల మంది 28 రోజుల్లోనే చనిపోతున్నారు.కేంద్రంలో బిజెపి అధికారంలో కొచ్చేముందు ఐసిడిఎస్‌ని బలోపేతం చేస్తామని చేసిన వాగ్దానాన్ని విస్మరించి 9 సంవత్సరాలుగా ఐసిడిఎస్ పథకానికి కేటాయింపులపై కోత పెడుతూ వస్తోంది. వేదాంత, ప్రథమ, వంటి స్వచ్ఛంద సంస్థలకు అంగన్వాడీ సెంటర్ల పర్యవేక్షణ బాధ్యతను అప్పగించింది. ప్రైవేటీకరణ ప్రక్రియను వేగవంతం చేసింది. ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా 2020లో నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చింది. దీనికి మన రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం వత్తాసు పలుకుతూ 172 సర్క్యులర్‌ను తీసుకొచ్చింది. అంగన్‌వాడీ సెంటర్లను ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేయాలని, పిపి1, పిపి2 ప్రారంబించాలని, ఫౌండేషన్ స్కూల్స్‌గా మార్చాలని రకరకాల జిమ్మిక్కులు చేస్తోంది. అంగన్‌వాడీల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురుకావడంతో కొంత వెనక్కి తగ్గినట్లు కనిపించినా తన ప్రయత్నం మానుకోలేదు. విలీనాల సర్క్యులర్‌ను రద్దు చేయలేదు. ప్రపంచంలో భారతదేశం ఆకలి మరణాల సూచీలో 107వ స్థానానికి దిగజారింది. అయినా 2023-24 కేంద్ర బడ్జెట్‌లో ఆహార భద్రతకి రూ. 90 వేల కోట్ల మేర కోత పడింది. పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఉపయోగపడుతున్న ఐసిడిఎస్ పథకానికి నామమాత్రంగా రూ.20, 554.31 కోట్లు కేటాయించారు. ఇది ఏమూలకూ చాలదు. 2017 నుండి టిఎ బిల్స్ ఇవ్వలేదు. సెంటర్ల నిర్వహణకు అంగన్‌వాడీలే పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితికి నెట్టబడ్డారు.లబ్ధిదారుల లిస్టులు తగ్గించటానికి పోషణ ట్రాకర్ యాప్‌ను తీసుకొచ్చారు. ఆధార్‌ను లింక్ చేశారు. దాదాపు 30శాతం చిన్న పిల్లలకి ఆధార్ కార్డులేవు. ఆధార్ కార్డులు తీసుకోవాలని అంగన్వాడీల మీద ఒత్తిడి పెంచారు. అంగన్‌వాడీలకు ఎటువంటి ట్రైనింగ్ లేకుండానే ఆన్‌లైన్ పని ప్రారంభించారు. ఫోన్‌లు పని చేయక పోవడం, ఆన్‌లైన్ వర్క్ చేయడానికి అవసరమైన నెట్ సిగల్స్ లేకపోవటం వలన మానసిక ఒత్తిడితో అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రభుత్వ విధానాల వలన పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్, నిత్యావసర వస్తువుల ధరలు అనేక రెట్లు పెరిగాయి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలను పెంచాల్సి ఉంది. కానీ, 2011 నుండి కేంద్రప్రభుత్వం ఒక్క పైసా కూడా పెంచలేదు. అంగన్‌వాడీలు పోరాటాల ఫలితంగా 2018లో మోడీ దీపావళి కానుకగా వర్కర్‌కి 1,500, హెల్పర్‌కి 750, మినీలకి 1,250 రూ. వేతనాలు పెంచుతానని దీపావళి కానుకగా ప్రకటించింది. కానీ, ఇంతవరకు అది అమలుకునోచుకోలేదు. 2022 ఏప్రిల్ 25న సుప్రీంకోర్టు అంగన్వాడీ ఉద్యోగులు 1972 చట్టం ప్రకారం గ్రాట్యుటీకి అర్హులే అని ఇచ్చిన తీర్పును అమలు చేయట్లేదు.







### తెలంగాణా కన్నా వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామన్న హామీ నిలబెట్టుకోవాలి

తెలంగాణా కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి హామీ నీటి మీద రాతగానే మిగిలిపోయింది. 2021 పిఆర్‌సి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీలకు 30 శాతం వేతనాన్ని పెంచింది. మాట తప్పను-మడమ తిప్పనన్న ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ మార్చి 20 'ఛలో విజయవాడ'కు వచ్చిన అక్క, చెల్లెమ్మలను అవమానించే విధంగా ఇళ్లకు పోలీసులను పంపారు. తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించారు. ఇన్ని నిర్బంధాల మధ్య కూడా వేలాదిమంది విజయవాడకు వచ్చి గళమెత్తారు, అంగన్‌వాడీల ఆవేదనను పిడిఎఫ్ ఎంఎల్‌సిలు శాసన మండలిలో ప్రభుత్వాన్ని నిలదీశారు. అంగన్‌వాడీలతో మాట్లాడి సమస్యల పరిష్కరిస్తామని ఆ సందర్భంగా ఐసిడిఎస్ మంత్రి ఇచ్చిన హామీ నేటికి అమలుకాలేదు. పక్కనే ఉన్న కర్ణాటక, గుజరాత్ లో గ్రాట్యూటి అమలుచేస్తున్నారు. తమిళనాడులో బేసిక్ అమలుచేస్తున్నారు. ఇటీవల కాలంలో మహారాష్ట్ర హర్యానా తదితర రాష్ట్రాల్లో వేతనాలు పెరిగాయి. కానీ మన రాష్ట్రంలో పెరగలేదు.

వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ మెనూ,

### మెనూ చార్జీలు పెంచాలి

ముఖ్యమంత్రి మానస పుత్రికని కొండంత రాగం తీస్తూ గర్భిణీలు, బాలింతలకు సెంటరులో వేడి వేడిగా ఆహారాన్ని అందించాలని 'వైయస్సార్ సంపూర్ణ పోషణ' పథకాన్ని ప్రారంభించారు. ఏ రోజు ఏమి వండి పెట్టాలో మెనూ తయారు చేశారు. గర్భిణీలు బాలింతలకు ఇస్తున్న ఆహారం సరిపోవటం లేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా కేటాయింపులు పెంచలేదు. గర్భిణీ, బాలింతలకు 125 గ్రాముల బియ్యం, 16 గ్రాముల నూనె, 30 గ్రాముల కందిపప్పు, కూరగాయలు, పోపు సామానులకు కలిపి ఒక్కొక్కరికి 1.40 పైసలు, గ్యాసుకు 0.50 పైసలు మాత్రమే ఇస్తున్నారు. పిల్లలకు ఒక్కొక్కరికి 75గ్రాముల బియ్యం, 5 గ్రాముల నూనె, 15గ్రాములు కందిపప్పు, గ్యాస్‌కు 50 పైసలు ఇస్తున్నారు. కనీసం రోజుకి సెంటర్లో 20 మంది గర్భిణీలు, బాలింతలకు వేడి వేడి ఆహారం అందించడానికి గ్యాస్‌కు ఇస్తున్నది రూ.10.00/- లు మాత్రమే. నెలకు రూ.250 వస్తాయి. కూరగాయలు, చింతపండు, కారం, ఉప్పు, పోపుదినుసులు అన్నింటికీ కలిపి రోజుకు రూ.28 నెలకు రూ. 700 ఇస్తారు. 2017 నుండి టీఏ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సెంటరు అద్దెలు 4 నెలల నుండి ఇవ్వడం లేదు. నెలనెలా వేతనాలు వచ్చే పరిస్థితి లేదు. సెంటర్ల నిర్వహణకు అధిక వడ్డీలకి అప్పులు తెచ్చి నడపటంవల్ల అంగన్వాడీలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.

### సంక్షేమ పథకాలు అమలుచెయ్యాలి

అందరికీ బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నానని ముఖ్యమంత్రి ఆర్భాటంగా ప్రకటనలు చేస్తున్నారు. అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులు కాదని, అతి తక్కువ వేతనం ఇస్తారు. సంక్షేమ పథకాల దగ్గరకొచ్చేసరికి మీరు సిఎఫ్ఎంఎస్‌లో వేతనాలు తీసుకుంటున్నారు కాబట్టి ఆ పథకాలకు మీరు అర్హులు కారని చెబుతున్నారు. అర్హత ఉన్న కుటుంబ సభ్యులకు కూడా అమలు చెయ్యట్లేదు. వికలాంగులు, వితంతువులకూ ఇవ్వడం లేదు. రిటైరయిన హెల్పర్‌కు రూ. 20 వేలు, వర్కరుకు 50 వేలు మాత్రమే ఇస్తున్నారు. పెన్షన్ లేదు. వృద్ధులకు ఇస్తున్న పెన్షన్ కూడా ఇవ్వడం లేదు. పదవీ విరమణ వయసును ఉద్యోగులందరికీ 62 సంవత్సరాలకు పెంచినా అంగన్వాడీలకు మాత్రం పెంచలేదు.

### హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలి

అంగన్వాడీ సెంటర్‌కి వచ్చే ప్రీ స్కూల్ పిల్లలకు అమ్మ తరువాత అమ్మలా హెల్పర్లు అనేక సేవలుఅందిస్తున్నారు. అదే సెంటర్లో ఖాళీ అయితే హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని జీవో ఉంది. కానీ జీవోని అమలు చేయకుండా కొన్నిచోట్ల రాజకీయ నాయకులు అధికారులు అడ్డుపడుతున్నారు. కుప్పం ప్రాజెక్టులో దాదాపు పది మంది హెల్పర్లకు ప్రమోషన్ అర్హత ఉన్నప్పటికీ ప్రమోషన్ ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారు. పార్వతీపురంలో ప్రమోషన్ ఇచ్చినా కూడా జాయిన్ కాకుండా రాజకీయ నాయకులు అడ్డుపడుతున్నారు. చిత్తూరు, అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం సహా అనేక జిల్లాల్లో ప్రమోషన్లు ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో రాజకీయ జోక్యం అరికట్టాలని కోరుతున్నాం.

### మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి

రాష్ట్రంలో 5,605 మినీ సెంటర్లు నడుస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో, మారు మూల గ్రామీణ ప్రాంతాల్లో పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు మినీ వర్కర్లు సేవ చేస్తున్నారు. 400లోపు జనాభా ఉంటే మినీ సెంటర్లు నడవాలి. కానీ మన రాష్ట్రంలో 1,000, 1,200 మంది జనాభా ఉన్న అనేక ప్రాంతాల్లో మినీసెంటర్లుగానే నడుస్తున్నాయి. మినీ వర్కర్లకు కనీసం వేసవి సెలవులు ఇవ్వడంలేదు. ప్రమోషన్లు ఇవ్వాలని జీవో ఉన్నా కూడా అమలు కావట్లేదు. దీంతో మినీ వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

### విజిట్ ల పేరుతో వేధింపులు ఆపాలి

అంగన్‌వాడీలకు ఇచ్చిన సెల్‌ఫోన్లు పనిచెయ్యటంలేదు. రకరకాల యాప్‌లు తెచ్చారు. పనిభారం పెరిగింది. ప్రకాశం జిల్లా టంగుటూరు ప్రాజెక్టులోని హనుమాయమ్మను రాజకీయ కక్షతో నిర్దాక్షణ్యంగా చంపారు. కనీసం మట్టి ఖర్చులు ఇచ్చే దిక్కు కూడా లేదు. కృష్ణాజిల్లా పామర్రు ప్రాజెక్టులో అన్నపూర్ణ అనే అంగన్‌వాడీ వర్కర్‌ను వైసిపి నాయకులు వేదింపులు, సిడిపిఓ బలవంతంగా లెటర్ వ్రాయించుకున్న ఫలితంగా ఆత్మహత్య ప్రయత్నం చేసుకొని నేడు విజయవాడలో చికిత్స పొందుతున్నది.ఈ నేపథ్యంలో ఈ క్రింది అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10 , 11 తేదీల్లో 36 గంటలు (పగలు, రాత్రి) కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ఆందోళనలను అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిన అవసరముంది.

డిమాండ్స్ :

1. అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలి.
2. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి ఇవ్వాలి.
3. రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలి.
4. అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలి.వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలి.
5. హెల్పర్ల ప్రమోషన్‌లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలి. ప్రమోషన్లో రాజకీయ జోక్యం అరికట్టాలి.
6. 300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలి. మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి.
7. అంగన్‌వాడీ విద్యను బలోపేతం చెయ్యాలి. పిల్లలకి యూనిఫామ్, అమ్మఒడి అమలు చెయ్యాలి.
8. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలి. గ్యాసును ప్రభుత్వమే సరఫరా చెయ్యాలి.2017 నుండి పెండింగ్‌లో ఉన్న టిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలి.
9. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, భీమా అమలుచెయ్యాలి.
10. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలి, ఆయిల్,కందిపప్పు క్వాంటిటీ పెంచాలి.
11. సీనియారిటీ ప్రకారం వేతనాలు ఇవ్వాలి,
12. హత్యకి గురైన హనుమాయమ్మ కుటుంబంలో ఒకిరికి ఉద్యోగం ఇవ్వాలి. నష్టపరిహారం చెల్లించాలి.
13. గ్రేడ్ ఎఎ సూపర్ వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలి.2022 లో పరీక్ష రాసి పెండింగ్‌లో ఉన్న గ్రేడ్ ఎఎ సూపర్‌వైజర్ పోస్టులలో మిగిలిన 164 పోస్టులను వెంటనే భర్తీ చెయ్యాలి.

## చినఎరుకుపాడు శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో శాకాంబరి ఉత్సవాలు



గుడివాడ : గుడివాడ రూరల్ మండలంలోని చినఎరుకపాడులో వేంచేసియున్న శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో శాకాంబరీ ఉత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైయాయి. వివిధ రకాల పండ్లు ,కూరగాయలతో శ్రీ శాకంబరి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీమహాలక్ష్మి అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకోగా, వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రీష్మ రుతువు తర్వాత వచ్చే వసంతకాలంలో తొలి పంటగ వచ్చిన పండ్లు, కూరగాయలతో అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరించి, ప్రజలందరూ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవస్థాన మేనేజింగ్ ట్రస్ట్ బొప్పుడి సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలియచేశారు. శాకంబరి ఉత్సవాల్లో దేవస్థాన మేనేజింగ్ ట్రస్టీలు డాక్టర్ సుగుణ, పొట్లూరి శ్రీనివాస్, వెంకటనాగఆదిలక్ష్మి, సూర్యప్రకాష్‌రావు, వేద పండితులు శ్రీనివాసశర్మ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సిటీకేబుల్ 28వ వార్షికోత్సవ వేడుకలు



గుడివాడ : స్థానిక శాంతినగర్ లోని సిటీ కేబుల్ కార్యాలయంలో శుక్రవారం 28వ వార్షిక మహెూత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎండి ఈడుపుగంటి అర్జున్‌రావు, సిబ్బందితో కలిసి ఎండి నారాయణప్రసాద్ వార్షికోత్సవ కేక్‌కట్ చేసారు. సిటీ కేబుల్ సంస్థను 28ఏళ్లు విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన ఎండి నారాయణ ప్రసాద్ ను అభినందిస్తూ సిబ్బంది, ఆపరేటర్లు పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిటీ కేబుల్ సంస్థ మారుతున్న కాలానికి అనుగునంగా, ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రేక్షకులకు పూర్తిస్థాయి వినోదాన్ని పంచడమే లక్ష్యంగా విజయవంతంగా 29వ ఏడాదిలోకి అడుగుపెట్టిందన్నారు. ఈ కార్యాక్రమంలో సిటీకేబుల్ ఆపరేటర్లు, సిటీ కేబుల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# జూలై 10న చలో విజయవాడ!

### ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా ఇచ్చిన ప్రమోషన్లో రిజర్వేషన్స్ ను అడ్డుకుంటున్న ఎపి ప్రభుత్వం-సమతా సైనిక్ దళ్

విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో సుమారు 33కు పైగా ప్రభుత్వ శాఖలు ఉండగా అందులో ఏ ఒక్క డిపార్ట్మెంట్ లోను ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగబద్ధమైన ప్రమోషన్ల ను రిజర్వేషన్స్ ను కల్పించడం లేదని,అత్యున్నత న్యాయస్థానాలైనా గౌరవ సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే గౌరవించడం లేదన్నారు భారతీయ బౌద్ధ మహాసభ, సమతా సైనిక దళ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ సుదర్శనం, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలోని ఏ ప్రభుత్వము రద్దు చేయని బహుజనుల కొరకై ఉన్న 30 సంక్షేమ స్కీములను, ప్రమోషన్లో రిజర్వేషన్స్ ను ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 100% పూర్తిగా, ఎస్సీ ఎస్టీల రాజ్యాంగ హక్కులను సమాధి చేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని అనేక డిపార్ట్మెంట్లో ముఖ్యంగా రవాణా శాఖలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా ఒక్క ప్రమోషన్ కూడా ఇవ్వటికీ ఇవ్వలేదంటే అది ఎంత ఘోరమైన తప్పిదమో ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులు గమనించాలన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయమని రవాణా శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావును అడిగినందుకు అనేక మంది ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఆయన ఒక కోటి 48 లక్షలు ప్రభుత్వ రెవిన్యూ దుర్వినియోగం చేసి సస్పెండ్ చేయమని ఎంక్వైరీ రిపోర్టు వస్తే ఇంతవరకు ప్రభుత్వం సస్పెండ్ చేయలేదంటే ఎంత నిర్లక్ష్యం కొనసాగుతుందో తెలుసుకోవచ్చని తెలిపారు.జూలై 3న రాష్ట్ర సచివాలయంలో పలువురు సెక్షన్ ఆఫీసర్లను, అసిస్టెంట్ సెక్రటరీలుగా అడహాక్ ప్రమోషన్లు ఇస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో 121ని ఉపసంహరించుకున్నట్లు జీఏడీ సెక్రటరీ (పొలిటికల్) రేవు ముత్యాల రాజు, జీఏడీ సెక్రటరీ (సర్వీసెస్) పోలా భాస్కర్ హైకోర్టుకు నివేదించారని, సెక్రటేరియట్లోని ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు హైకోర్టులో చాలాకాలం నుండి ప్రమోషన్లో రిజర్వేషన్ సాధించడానికి చట్టబద్ధంగా ప్రయత్నం చేస్తున్న ప్రతి సందర్భంలో, ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వెంకటరామిరెడ్డి, బీసీలను కలుపుకొని, చీఫ్ సెక్రటరీగా పనిచేసిన ఎల్వి సుబ్రహ్మణ్యంతో మొదలు ఇప్పటి గౌరవ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి తో సహా, సుప్రీం కోర్టు, హైకోర్టు తీర్పులను తుంగలో తొక్కి ప్రమోషన్ లో రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుంటున్నారన్నారు.

**జులై 4వ తారీఖున కాన్సెక్వెన్షియల్ సీనియారిటీ** తో ఎస్సీ,ఎస్టీ లకు ఇచ్చిన ప్రమోషన్స్, క్యాచప్ అప్ రూల్ తో రివైజ్ చేయాలనీ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి ఫైల్ నెంబర్: 2093417పై సంతకం చేశారని,హైకోర్టు ఇచ్చిన తీర్పు 24 గంటలు గడవక ముందే ఈ అన్యాయానికి పాల్పడ్డారని తెలిపారు.ఇది రాజ్యాంగ విరుద్ధమని, సుప్రీంకోర్ట్, హైకోర్టు తీర్పులకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లకు విరుద్ధంగా వరిపాలిస్తుందని తెలిపారు. ఎస్సీ,ఎస్టీలను దగా చేయడానికి రాజ్యాంగ వ్యతిరేకమైన ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఎదిరించాల్సిన సమయం ఇదే అన్నారు. ఈ దుర్మార్గం పై వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు విజయవాడ అలంకార్ థియేటర్ వద్ద ఉన్న దర్నా సెంటర్ కు జులై 10వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు ఉద్యోగస్తులందరూ హాజరు కావాలని ఈ దుర్మార్గమైన క్యాచప్ రూల్ ను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.మనువాద ప్రభుత్వాలచే అణచివేయబడుతున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు దశాబ్దాలు తరబడి సుప్రీంకోర్టు, హైకోర్టులలో అనేక పర్యాయాలు న్యాయం కోసం కేసులు వేసి, రాజ్యాంగబద్ధంగా విజయం సాధించినారని, ఆ తీర్పులకు లోబడి పరిపాలించవలసిన రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీలకు వ్యతిరేకంగా వ్యవహరించటం భారత రాజ్యాంగాన్ని అవమానపరచడమే అని అన్నారు.రాష్ట్రంలోని అన్ని ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాలు రూల్ ఆఫ్ రిజర్వేషన్ సాధించడానికి, ప్రమోషన్లో రిజర్వేషన్ పొందడానికి, రోస్టర్ పాయింట్స్ ప్రకారం ప్రమోషన్లు సాధించడానికి సమాయత్తం కావాలన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎంఈఓ1, ఎంఈఓ 2, గ్రేడ్ 1, గ్రేడ్ 2, స్కూల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీలో ఎలాంటి రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదనే సమాచారం పెద్ద ఎత్తున రాష్ట్రంలో వస్తున్నదని,దీనిపైన రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ప్రకారం సమాచారం ప్రిన్సిపల్ సెక్రటరీని అడిగి వివరాలు తెలుసుకున్నామన్నారు . చట్టబద్ధంగా పోలీసుల వద్ద నుండి జులై 10వ తేదీన విజయవాడలో ధర్నా చేయుటకు పోలీసు పర్మిషన్ తీసుకున్నామని,చట్టబద్ధంగా శాంతియుతంగా ఉద్యోగస్తులు తమ నిరసనను తెలియజేయడం అనేది ప్రజాస్వామ్య బద్ధమైనదన్నారు.

ఈ ధర్నా కు అన్ని డిపార్ట్మెంట్ల ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ ధర్నాలో ఇంతవరకు పాల్గొంటామని తెలియజేసిన సంఘాలు:

1.డాక్టర్ మద్దు అంకయ్యగారు ఇండియన్ లేబర్ పార్టీ జాతీయ అధ్యక్షులు.

2.పంతగాని రమేష్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంధ్ర బహుజన సమితి.

3.పట్టపు శీనయ్య ఏపీ ఎస్ సి , ఎస్ టి గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్.

4.ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎస్/16 దుంగా రత్న ప్రదీవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు.

5.డాక్టర్ మేడికొండ ప్రసాదరావు అధ్యక్షులు
టీటీడీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్
చిత్తూరు తిరుపతి ఉమ్మడి జిల్లాల ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

6.యన్. మోహన్ కుమార్ ధర్మా ఎరుకల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు,
ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి.

7.అఖిల భారత ఆదివాసీ ఉద్యోగుల సంఘం. APరాష్ట్ర అధ్యక్షులు కొమరగిరి శ్రీనివాసరావు

8.ఆల్ ఇండియా ఎస్ సి, ఎస్ టి, బీసీ ,మైనారిటీ ఉద్యోగుల సంఘం.

9.ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ సి, ఎస్ టి, ఉద్యోగుల సంఘం,

10. బహుజన టీచర్స్ అసోసియేషన్, 11.స్టేట్ ఆడిట్ ఎస్ సి, ఎస్ టి, ఉద్యోగుల సంఘం.

12.ఆర్ %అ% బి ఎస్ సి, ఎస్ టి, ఉద్యోగుల సంఘం,

13.సెక్రటేరియట్ ఎస్ సి, ఎస్ టి, ఉద్యోగుల సంఘం,

14.కమర్షియల్ టాక్స్ ఎస్ సి, ఎస్ టి, ఉద్యోగుల సంఘం.

15.ఇరిగేషన్ ఎస్ సి, ఎస్ టి, ఉద్యోగుల సంఘం.

16.ఆర్ టి సి ఎస్ సి, ఎస్ టి, ఉద్యోగుల సంఘం.

17.మామిడి రవి సిద్ధార్థ భీమ్ సేన, విశాఖపట్నం ఇతర సంఘాలు ఈ ధర్నా లో పాల్గొననున్నాయి.

# రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు

2023 ఎండింగ్‌లో అయిదు (తెలంగాణ, మిజోరం, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, చత్తీస్‌గఢ్), వచ్చే సంవత్సరం లోక్‌సభ ఎన్నికలతోపాటు నాలుగు (సిక్కిం, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్), 2024 చివరిలో మరో మూడు (హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్) రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి వుంది. అంటే ఏడాది వ్యవధి (నవంబర్ 2023-నవంబర్ 2024 మధ్య) మొత్తం 12 రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతాయి. కేంద్రం ఒకవైపు జమిలి ఎన్నికల ఆలోచన చేస్తోంది. వీటిలో ఏడు రాష్ట్రాలు పెద్దవి, మిగిలిన అయిదు చిన్న రాష్ట్రాలు. ఈ రాష్ట్రాలలో మెరుగైన ఎంపీ సీట్లు సాధించడం బీజేపీకి అత్యంత అవసరంరాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. తాజాగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ యాత్రకు వెళ్ళిన నేపథ్యంలో ఏపీలో అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలు రావచ్చని, తెలంగాణ సహా అయిదు రాష్ట్రాల ఎన్నికలతోపాటే ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరగవచ్చన్న ఊహాగానాలు నడన్‌గా మొదలయ్యాయి. ఒకరోజు పర్యటనకు ఢిల్లీ వెళ్ళిన సీఎం వైఎస్ జగన్.. ముందుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కలిశారు. ఆ తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో గంటకు పైగా భేటీ అయ్యారు. ఆ తర్వాత కాసేపు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కూడా సమావేశమయ్యారు. అయితే, మోదీని కలిసి బయటికి వచ్చిన కాసేపటికే ఏపీలో ముందస్తు ఎన్నికలు జరిపించాల్సిందిగా నరేంద్ర మోదీని ఏపీ సీఎం కోరారంటూ జాతీయ మీడియాలో ఓ లీకేజీ వచ్చింది. దీన్ని ఓ జర్నలిస్టు ట్వీట్ చేయడంతో హడావిడి మొదలైంది. ట్వీట్ ఆధారంగా తెలుగు న్యూస్ ఛానల్స్ బ్రేకింగ్ న్యూస్ ప్రారంభించాయి. అయితే కాసేపటికే ఏపీలో ముందస్తు యోచన లేదంటూ జగన్ వెంటే ఢిల్లీ పర్యటనలో వున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి మీడియా ప్రతినిధులకు కాల్ చేసి మరీ చెప్పారు. మరి ఏ నిప్పు లేకుండానే ఈ పొగ బయటికి వచ్చిందా ? అసెంబ్లీని ముందుగానే రద్దు చేసి, అయిదు రాష్ట్రాల ఎన్నికలతోపాటు ఎన్నికలకు వెళ్ళాలని ఏపీ సీఎం జగన్ మదిలో వుందా? లేదా ? లేకుండానే ఈ లీకేజీ ఎలా వచ్చింది? ఈ అంశాలు కాసేపు గందరగోళం కలిగించాయి. ఎందుకంటే అధినేతల అంతరంగాన్ని వారు తమ దగ్గరి వారితో మీడియాకు లీకు చేయిస్తేనేగానీ నిజం వెలుగులోకి రాదు.నిజానికి ఏపీలో ముందస్తు వుండొచ్చన్న ఊహాగానాలు రావడం ఇదే మొదటి సారి కాదు. గత ఆరు నెలలుగా ఈ మేరకు ఏదో ఒక పత్రిక కథనాలు రాస్తూనే వుంది. అయితే తాజాగా జగన్, మోదీ భేటీ తర్వాత ఈ మేరకు లీకేజీ రావడం యాదృచ్ఛికమైతే కాదు. ఎందుకంటే జాతీయ స్థాయిలో బీజేపీ వ్యూహ రచన కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత మారింది. ఇటీవల విపక్షాలు కొత్తగా కూటమి కట్టేందుకు పాట్నాలో భేటీ నిర్వహించడం, దానికి 17 పార్టీలు హాజరు కావడం, మలి విడత సమాలోచనలు బెంగళూరు సిటీలో జులై 17, 18 తేదీలలో జరపనున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ పంథా మార్చిందనే చెప్పాలి. కొత్త ఆలోచనలు అమలు చేయడం ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల్లో అధికారంలో వున్న పార్టీలతో కూడా బీజేపీ వ్యవహార శైలిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. మే నెల కంటే ముందు తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం పతాక స్థాయిలో వుండింది. కానీ గత రెండు నెలలుగా ఈ రెండు పార్టీల మధ్య మాటల మంటలు గతంలోలాగా లేవు. అధికార బీఆర్ఎస్ కీలక నేతలు కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడుతున్నారు. అడపాదడపా కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, టీ.సర్కార్‌లో నెంబర్ టూ కేటీఆర్, ఆర్థిక మంత్రి హరీశ్ రావు.. కాంగ్రెస్ పార్టీని దుయ్యబడుతున్నారు. అటు ఏపీలో టీడీపీ, జనసేన పార్టీలతో బీజేపీ ఫ్రెండ్షిప్ ఖాయమన్న ప్రచారం కూడా సడన్‌గా ఆగిపోయింది. వైసీపీకే అక్కడ బీజేపీ కేంద్ర నాయకత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాలలో అధికార పార్టీల పట్ల కేంద్రంలో అధికారంలో వుంటూ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్న భారతీయ జనతా పార్టీ వైఖరి మెతకగా మారడం కచ్చితంగా యాదృచ్ఛికమైతే కాదు. దీని వెనుక సుదీర్ఘ వ్యూహం వుండొచ్చని రాజకీయ విశ్లేషకులు టీవీ డిబేట్లలో అభిప్రాయపడుతుండడం బీజేపీ వైఖరిని లోతుగా విశ్లేషించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది.. ఈక్రమంలో 2024 ఏప్రిల్, మే నెలలో జరగాల్సిన లోక్‌సభ ఎన్నికలను కాస్త ముందుకు అంటే రెండు, మూడు నెలల ముందుకు జరిపితే.. దానికి కేంద్ర ఎన్నికల సంఘం కూడా సానుకూలంగా స్పందిస్తే.. 9 రాష్ట్రాల అసెంబ్లీలతోపాటు లోక్‌సభ ఎన్నికలకు వెళ్ళే అవకాశం వుంటుంది. 2024 ఎండింగ్‌లో ఎన్నికలు జరగాల్సిన మూడు రాష్ట్రాలలో మహారాష్ట్ర, హర్యానాల్లోను బీజేపీ ప్రభుత్వాలే వున్నాయి. సో.. బీజేపీ జాతీయ నాయకత్వం గనక జమిలి ఎన్నికలను ప్లాన్ చేస్తే ఆ రెండు రాష్ట్రాలు కూడా అసెంబ్లీలను రద్దు చేసి.. 2024 జనవరి, ఫిబ్రవరిలలో ఎన్నికలకు రెడీ అవ్వొచ్చు. ఇక బీజేపీతో వైరమున్న జార్ఖండ్ ముక్తి మోర్చా ఆ రాష్ట్రంలో ముంద స్తుకు ఏ మేరకు సహకరిస్తుందో ఇప్పుడే చెప్పలేం. కానీ 11 రాష్ట్రాలు ముందు కొచ్చినపుడు జార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్ కూడా ముందుకు వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఈ లెక్కన మినీ జమిలి ఎన్నికల వ్యూహంలో భాగంగా బీజేపీ హైకమాండ్ వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్నట్లు కూడా భావించవచ్చు. దేశవ్యాప్తంగా సడన్‌గా జమిలి ఎన్నికలను ప్లాన్ చేస్తే ఆ ప్రయోగం వికటించే అవకాశాలు వున్నాయి. దాంతో కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడం కూడా అంత ఈజీ కాదు. ఈక్రమంలోనే మినీ జమిలి ఎన్నికలను 2024 జనవరి, ఫిబ్రవరిలో వచ్చేరకంగా ప్రధాని మోదీ, అమిత్ షా ప్లాన్ చేస్తున్నారేమో అనిపిస్తోంది. ఏపీ ముందస్తుపై వచ్చిన లీకేజీ కూడా వైసీపీ నుంచి వస్తే ఆ వెంటనే దానికి ఖండించే వారు కాదు. ఆ లీకేజీ బీజేపీ వైపు నుంచి వచ్చిందా అన్న అనుమానాలు కూడా వినిపిస్తున్నాయి. మినీ జమిలి ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీతో నేరుగా తలపడే రాష్ట్రాలలో ఒకరకమైన వ్యూహం, థర్డ్ పార్టీతో తలపడే రాష్ట్రాలలో ఇంకోరకం వ్యూహాన్ని కమలనాథులు అవలంభించే సంకేతాలున్నాయి. అందులో భాగంగానే తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పట్ల, ఏపీలో వైఎస్సార్సీపీ పట్ల బీజేపీ వైఖరి మారి వుండొచ్చు. ఇక్కడ ఇంకో అంశాన్ని కూడా చెప్పుకోవాలి. మహారాష్ట్ర తరహా పాలిటిక్స్ బీహార్‌లోను మొదలైన సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే ఆ రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం ఏర్పడవచ్చు. దానిని సాకుగా చూపి అక్కడ కూడా అసెంబ్లీ రద్దు చేసి, ఎన్నికల దిశగా అడుగులు పడొచ్చు. అపుడు మినీ జమిలిలో 13వ రాష్ట్రంగా బీహార్ కూడా చేరుతుంది. ఇక గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రపతి పాలనలో వున్న జమ్మూ కశ్మీర్‌లో ఇపుడు దాదాపు సాధారణ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో మినీ జమిలిలో ఆ రాష్ట్రాన్ని కూడా కలిపే అవకాశాలున్నాయి. మొత్తమ్మీద ప్రాంతీయ పార్టీల కంటే కూడా జమిలి ఎన్నికల వ్యూహంతో కేంద్రంలోని బీజేపీ నాయకత్వమే ముందస్తు వ్యూహరచన చేస్తుందన్న సంకేతాలకు ఆస్కారమిస్తున్నాయి. ఈ మధ్యనే తెలంగాణ సహా అయిదు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులను మార్చడం, త్వరలో మరో ఆరు రాష్ట్రాల బీజేపీ యూనిట్ల ప్రెసిడెంట్లను మార్చబోతూ వుండడం మినీ జమిలి ఊహాగానాలకు బలం చేకూరుస్తున్నాయి.



# ఘనంగా ఎం.ఆర్.పి.ఎస్. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చీరాల,జూలై 07, ప్రజా పాలన : చీరాల మండలం, విజయనగర్ కాలనీ నందు, మాదిగ రిజర్వే షన్ పోరాట సమితి(ఎం.ఆర్. పి. ఎస్.), 29 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలచే జెండా ఆవిష్కరణ చేయించగా, ఎం.ఎస్.పి, ఎం.ఆర్.పి.ఎస్., ఎం.ఇ.ఎఫ్. నాయకులు పాల్గొని మాట్లాడారు.'ఎం.ఆర్.పి.ఎస్. సీనియర్ నాయకులు,ప్రస్తుత ఎం.ఎస్.పి.బాపట్ల జిల్లా అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మీనర్సయ్య మాదిగ' మాట్లాడుతూ, 1994 సంవత్సరంలో, జులై 7 తేదీన, ఎం.ఆర్.పి.ఎస్. ఉద్యమం మాదిగ, ఇతర ఉపకులాలకు జరుగుతున్న అన్యాయం,వివక్ష ను రూపుమాపే లక్ష్యంతో, 'సామాజిక పరివర్తకులు మంద కృష్ణ మాదిగ చే' ఆవిర్భవించడం జరిగిందని,ఎస్సీ లను ఏబీసీడీ లుగా వర్గీకరించి, ఆయా కులాల ప్రాతిపదికగా, ఎవరి వాటా వారికి ఇవ్వాలనే కృతనిశ్చయంతో, ప్రారంభించి న ఎం.ఆర్.పి.ఎస్. భారతదేశ చరిత్రలోనే ఎన్నో దళిత, సా మాజిక ఉద్యమాలకు, స్ఫూర్తి గా నిలబడిందని కొనియాడా రు. అలాగే ఎం ఇ ఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు వంగేవరపు రమేష్ మాదిగ మాట్లాడుతూ, ఒకానొక కాలంలో మాదిగలంటే ఊరి చివరన జీవించే ఒక సమూహంగా, సమాజంలో సరైన ప్రాధాన్యత, గుర్తింపు లేని వర్గంగా చూసేవారని, అలాంటి పరిస్థితుల నుండి, నేడు పేరు చివరన మాదిగ అని, గర్వంగా చెప్పుకునే స్థితికి రావడం జరిగిందని, మాదిగ లంటే ఆత్మగౌరవ ప్రతీకలని, నమ్మిన సిద్ధాంతం కోసం,లక్ష్యం కోసం అలుపెరగక పోరు చేసే వీరులుగా గుర్తించబడింది ఎం.ఆర్.పి.ఎస్. ఉద్యమ ద్వారానేనని,ఈ ప్రయాణంలో ఎం.ఆర్.పి.ఎస్. వర్గీకరణే లక్ష్యంగా" కొనసాగుతూ, హృద్రోగ చిన్నారులకు, వికలాంగులకు, వృద్ధులకు, ఇతర అణగారిన వర్గాలకు బాసటగా నిలిచిందని, అందుకు ప్రత్యక్ష సాక్ష్యాలే 'ఆరోగ్యశ్రీ, సామాజిక పెన్షన్ల పెంపుదల,రేషన్ బియ్యం 2 నుండి 5 కిలోలకు' పెంచడమని, అదే విధంగా నేటికి మాదిగలలో కాస్తో, కూస్తో అభివృద్ధి జరిగిందంటే, అది కేవలం మంద కృష్ణ మాదిగ ఎం.ఆర్.పి.ఎస్.ద్వారా, రిజర్వేషన్ల కొరకు చేసిన ఉద్యమ ఫలితమేనని, నిస్సందేహంగా చెప్పవచ్చునన్నారు. ఎందుకనగా 2000 నుండి 2004 సంవత్సరం వరకు, 4 సంవత్సరాలపాటు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించి అమలుపరచబడగా, సుమారు 22 వేల ఉద్యోగాలు మాదిగలు పొందారన్నారు. అయితే కుటిల రాజకీయాలు, కుతంత్రాలు ఒకపక్క, రిజర్వేషన్లకు వ్యతిరేకులు ఇంకోపక్క, ఎం.ఆర్.పి.ఎస్. ఉద్యమానికి తూట్లు పొడుస్తున్నా సరే, అలుపెరగక మరింత నూతనోత్తేజంతో,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని రద్దు చేసినపుడు, అంబేద్కర్ రాజాగృహంపై దుండగులు దాడి చేసినపుడు, ఢిల్లీ వేదికగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో, మహత్తర పోరాటాన్ని సాగించి, తిరిగి పొందడం జరిగిందని గుర్తు చేశారు.ఈ 29 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో, ఎస్సీ రాజకీయ నాయకుల మీద దాడులు జరిగినపుడు కానీ, సామాజిక ఉద్యమకారులపై, ప్రభుత్వాలు అన్యాయంగా వ్యవహరించినపుడు కానీ, అందరి కంటే ముందుగా స్పందించి న్యాయం చేకూర్చేలా, పోరాటాలు చేసింది ఎం.ఆర్.పి.ఎస్. ఉద్యమం మాత్రమే అన్నారు.ఒక పక్క ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఉద్యమాలు చేస్తూనే,ఇతర సమస్యల కోసం ఎం.ఆర్.పి. ఎస్. ప్రజల పక్షాన నిలబడుతుందని, ఏది ఏమైనప్పటికీ ఎం.ఆర్.పి.ఎస్. యొక్క అంతిమ లక్ష్యం మాత్రం ఎస్సీలను, ఏబీసీడీ లుగా వర్గీకరించేందుకు, అవిరళ కృషి చేస్తుందని స్పష్టం చేశారు.తొలుత గ్రామ పెద్దలు దుడ్డు ఏసుపాదం, తేళ్ల ప్రసాద్, తేళ్ల సాగర్ బాబు లు జెండా ఆవిష్కరణ చేశారు. కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచి పెట్టి, ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్. బాపట్ల జిల్లా కో– కన్వీనర్ దుడ్డు వందనం మాదిగ, ఎం.ఇ.ఎఫ్.నాయకు లు తేళ్ల రమేష్, బండి భిక్షాలు, కొమ్మూరి లైమన్, ఎం.ఆర్.పి. ఎస్, ఎం. ఎస్.ఎఫ్. నాయకు లు మల్లవరపు చిట్టిబాబు, తేళ్ల వంశీ, దుడ్డు శేషగిరి, తేళ్ల జాన్ వెస్లీ, దుడ్డు రాంబాబు, తేళ్ల నాగరాజు, చుండూరి రమేష్, తేళ్ల కిరణ్, దుడ్డు యోహాన్, దుడ్డు చక్రవర్తి, పిల్లి సుబ్బా రావు, దుడ్డు దినేష్, పూర్ణ, యెహోషువ, రాజు, సుబ్బారావు, అబ్రహం లింకన్, అఖిల్, అభిషిక్త్ పాల్గొన్నారు.

# తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లింలకు గౌరవప్రదమైన స్థానం: డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట . జూలై 7 ( ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట నియోజకవర్గ మైనార్టీ నాయకుల సమావేశం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డా.చదలవాడ అరవింద బాబు ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ది:13-07-2023 న పల్నాడు జిల్లా ముస్లిం మైనారిటీ ఆత్మీయ సదస్సు జరుగుతుందని తెలియజేశారు.ఈ సదస్సుకు రాష్ట్ర మైనారిటీ నాయకులు మాజీ శాసన మండలి చైర్మెన్,పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఏ అహమ్మద్ షరీఫ్,రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహమ్మద్,రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్,రాష్ట్ర నూర్ బాష సాధికార సమితి అధ్యక్షులు షేక్ సుభాన్,రాష్ట్ర మాజీ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ షేక్ నాగుల్ మీరా,మాజీ మైనారిటీ శాసనసభ్యులు,పల్నాడు జిల్లా టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జీలు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లాలోని ముస్లిం మైనారిటీ సోదరులు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు,జిల్లా,నియోజకవర్గ,మండల మైనారిటీ సెల్ విభాగాలు,అన్నీ కమిటీలలో ఉన్న మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో మైనారిటీ మరియు నూర్ బాష సోదరులను హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మరియు పల్నాడు జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ మాట్లాడుతూ.....తెలుగుదేశం పార్టీ హయాంలో ముస్లిం మైనారిటీలకు స్వర్ణ యుగంలా ఉండేదని పేదలు ఆనందంగా జీవించే వారని రంజాన్ తోఫా,దుల్హన్,విదేశీ విద్యా, ఖబరస్థాన్ ల ఆధునీకరణ, మసీదులు, షాదీఖానాలకు నిధులు, మౌజన్-ఇమాంమ్లకు జీతాలు ఇలా అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ముస్లిం మైనారిటీలను ఆదుకున్నారని గుర్తు చేశారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక మైనారిటీలకి చెందిన అన్నీ పథకాలను తిలోధకాలు ఇచ్చి ముస్లిం మైనారిటీలను మోసం చెశారని మండిపడ్డారు.రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల పై దాడులు పెరిగిపోయని,అక్రమ కేసులు,వక్ఫ్ బోర్డు స్థలాలు అన్యాక్రాంతం చేస్తూ,ముస్లిం మైనారిటీలను మనూభావాలను కించపరుస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి వెన్నంటి ఉండి ముస్లిం మైనారిటీలను చైతన్యవంతం చేసే విధంగా ఈ సభ జరుగుతుందన్నారు.కావున ముస్లిం మైనారిటీ మరియు నూర్ బాష సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ముస్లిం మైనారిటీలు తెలుగుదేశం పార్టీ వెన్నంటి ఉండే విధంగా చాటాలని కోరారు.ఈ సమావేశంలో డా??చదలవాడ అరవింద బాబుతో, పాటు జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ,కృష్ణ జిల్లా మచిలీపట్నం ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాజా,రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి మన్నాన్ షరీఫ్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మీరావలి,పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సైదావలి,అధికార ప్రతినిధి షేక్ ఉమర్,రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రఫీ,జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ షేక్ ఖలీల్,నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షులు షేక్ మాబు,పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ నాగూర్,రొంపిచర్ల మండల మైనారిటీ అధ్యక్షులు షేక్ రసూల్,నరసరావుపేట మండల మైనారిటీ అధ్యక్షులు షేక్ హుస్సేన్ వలి,పట్టణ మైనారిటీ అధ్యక్షులు షేక్ బడే బాబు,సయ్యద్ బాషా,మౌలాలి,ఇమాంసా,గఫూర్,మస్తాన్వలి మాబుల,అక్బర్ అలీ మరియు తదితురులు పాల్గొన్నారు.

# 60 సంవత్సరాల సమస్యకు పరిష్కారం...

## చొరవ చూపిన జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు...!



మచిలీపట్నం కలెక్టరేట్ జూలై 7 ప్రజాపాలన :బాపులపాడు మండలం వెంకటాపురం గ్రామం సెక్షన్ 22 ఏ జాబితా నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ పి రాజాబాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ తో కలిసి వెంకటాపురం గ్రామ రైతులకు ఈ ఉత్తర్వులు అందజేశారు. వివరాల్లోకి వెళితేగన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం వెంకటాపురం గ్రామం ఇనాం గ్రామంగా రికార్డుల నందు నమోదు కాబడి ఆ గ్రామంలో 489.44 ఎకరాలు భూమి ఇనాం రద్దు చట్టం ప్రకారం పరిష్కారం అయిందా లేదా అనే విషయమై రికార్డులు లభ్యం కాక సుమారు 60 సంవత్సరాలుగా ఈ సమస్య అపరిష్కృతంగా ఉండిపోయింది.వెంకటాపురం గ్రామంలోని భూములను సమీపంలోని చిరివాడ, గారపాడు గ్రామాల ప్రజలు సాగు చేసుకుంటూ అనేక సంవత్సరాలుగా సుమారు 400 మంది రైతులు జీవన భృతి పొందుతున్నారు.2018 సంవత్సరంలో ఈ భూమిని సెక్షన్ 22 ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వలన ఆ గ్రామంలో భూములు కలిగిన రైతులు అనేక ఇబ్బందులు పడుతూ వస్తున్నారు.గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ అభ్యర్థన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం కూడా దీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబును ఆదేశించింది.దీంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ భూమి రికార్డులను కలెక్టరేట్లోని రికార్డు గదులు, , బాపులపాడు మండల కార్యాలయంలోని రికార్డు గదులతో పాటు మంగళగిరిలోని రాష్ట్ర పురాతన రికార్డులు భద్రపరచు కార్యాలయంలో కూడా వెదకాలని రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆ మేరకు రెవిన్యూ అధికారులు సిబ్బంది శ్రమించి అన్ని రికార్డులు పరిశీలించారు. ఆ గ్రామం పూర్వమే పరిష్కారం అయినట్లు అన్ని రికార్డులలో పట్టా భూమిగా నమోదు కాబడిందని తేలింది. అంతేకాకుండా 1928 సంవత్సరానికి సంబంధించిన భూమి కొలతల రికార్డు కూడా లభ్యమయింది. అలాగే 1972-73 సంవత్సరాల అడంగళ్ల ఒరిజినల్ బాపులపాడు కార్యాలయం రికార్డు గదిలో లభ్యమయింది.ఆ రికార్డులన్నీ పరిశీలించి ఆ భూమిని సెక్షన్ 22 ఏ జాబితా నుండి తొలగించేందుకోసం తనకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులకు సూచించారు.ఆ మేరకు గుడివాడ రెవిన్యూ డివిజనల్ అధికారి పద్మావతి సమర్పించిన నివేదికను పరిశీలించి జిల్లా కలెక్టర్ రాజాబాబు ఈనెల 6 వ తేదీన గురువారం వెంకటాపురం గ్రామానికి సంబంధించి పట్టా భూమి మొత్తం సెక్షన్ 22 ఏ జాబితా నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే 27.17 ఎకరాల ప్రభుత్వ భూమిని సెక్షన్ 22 ఏ జాబితా నందు కొనసాగిస్తూ కూడా ఉత్తర్వులు జారీ చేశారు.తాజా ఉత్తర్వుల తో సుమారు 400 మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. వారు పట్టాదారు పాస్ పుస్తకాలు, బ్యాంకు రుణాలు ప్రభుత్వ పథకాలు పొందేందుకు అన్ని విధాల అవకాశం లభించింది.

## రూరల్ మండలంలో జగనన్న సురక్ష



గుడివాడ : గుడివాడ రూరల్ మండలం మల్లయ్యపాలెం గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం ఎపిపి గద్దె పుష్ప రాణి, జడ్పిటిసి సభ్యులు గోళ్ళ రామకృష్ణ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే లక్ష్యంతో 11 రకాల ప్రధాన ధృపత్రాలను అతి తక్కువ సమయంలో ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి వైస్ చైర్మన్ కంభంపాటి రాజ్యలక్ష్మి, తహశీల్దార్ కె.ఆంజనేయులు, ఎంపీడీవో వెంకటరమణ, అర్‌డబ్ల్యూ ఎస్ ఏఇ డి.వెంకటేశ్వరరావు, పార్టీ నాయకలు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మనసున్న మారాజు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 7 (ప్రజా పాలన ప్రతినిధి): 12వ వార్డులోని "జగనన్న సురక్ష " కార్యక్రమానికి హాజరైన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , వార్డులోని అనారోగ్యంతో బాధపడుతూ షేక్ దరియా హుస్సేన్ ఇంటిని స్వయంగా సందర్శించి హుస్సేన్ ని పరామర్శించారు. పలుమార్లు పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న మంజూరు కావట్లేదని, ఇల్లు గడవక ఇబ్బందిలు పడుతున్నామని కుటుంబ సభ్యులు గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకురాగా తక్షణమే సంబంధిత అధికారులకు స్వయంగా ఫోన్ చేసి వారి సమస్య తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించగా వికలాంగుల ధ్రువీకరణ పత్రం అందజేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే.వెల్లంపల్లి కృషితో.50వ డివిజన్లో 20 లక్షలతో.రిటర్నింగ్ వాల్ పునఃశంకుస్థాపన..:బంక విజయ


ఎన్టీఆర్ జిల్లా (ప్రజా పాలన ప్రతినిధి):విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 20,00, 000లక్షల జనరల్ ఫండ్స్ తో 50వ డివిజన్ జెండా చెట్టు కొండ ప్రాంతం ప్రాంతం లో రిటర్నింగ్ వాల్ పునః శంకుస్థాపనఇటీవల 50 వ డివిజన్లో ప్రజల సమస్యలుతెలుసుకునేందుకు. పర్యటించిన పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు దృషికిరిటర్నింగ్ వాల్ పూర్తి చెయ్యలని స్థానికుల కి నడవటానికి ఇబ్బంది పడుతున్నారు అని 50వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ . బంక విజయ తెలియచేశారు.వెంటనే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో సంప్రదించి రిటర్నింగ్ వాల్ పూర్తి చెయ్యలని ఆదేశించారు. శుక్రవారం నాడు.50 వ డివిజన్ ఇంచార్జ్ బంక విజయ పూజ కార్యక్రమము చేసి ప్రారంభించటం. జరిగింది. ఈ కార్యక్రమంలో.స్థానిక నాయకులు,మదూరు బోయిన వీరాస్వామి లంకె నాంచారమ్మ, లంకె చిన్న, లంకె దుర్గ,లంకె సాంబ, ఏసు, కన్వీనర్లు, గృహ సారథులు కర్రి రమేష్, బోయి నరసింహ, స్థానికనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు ఆషాడ మాసం సారే.. బోనం సమర్పించిన విజయనిర్మల, రాజేశ్వరి బృందం

ఎన్టీఆర్ జిల్లా (ప్రజా పాలన ప్రతినిధి):విజయవాడ పశ్చిమ నియోజకవర్గం చిట్టినగర్ సెంటర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం వెనక భాగం నుండి .బెజవాడ కనకదుర్గమ్మకు ఆషాడం సరే. నాగోతి విజయ నిర్మల తమ్మిన రాజేశ్వరిఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా విజయవాడ కనకదుర్గమ్మకు పసుపు కుంకుమ చీర జాకెట్టు.. అమ్మవారికి అతి ఇష్టమైన అంబలి బోనం. మరియు పళ్ళు రకాల స్వీట్లుతో. ఫ్రూట్స్. అనేకమంది మహిళలుచే ఆషాడం సరే తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో.లక్ష్మి . శిరీష. ఆదిలక్ష్మి. పావని .రవణమ్మ.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

సరుబుజ్జి (ప్రజా పాలన ప్రతినిధి): పెద్ద వెంకటాపురం గ్రామంలో



ఆర్బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంకు వారి సౌజన్యంతో ఎస్ ఎస్ టి స్వచ్ఛంద సంస్థ వారు ఉపాధి కూలీలకు ఆర్థిక అక్షరాస్యై అవగాహన కల్పించారు. ఆన్లైన్ లావాదేవీలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎల్ఎఫ్ సిబ్బంది సిహెచ్ వెంకటేష్ రామారావు ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలనాయుడు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్రానికి భవిష్యత్తు

## మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి

ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి :పెద్దకడుబూరు మండలం, తారాపురం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రానికి భవిష్యత్ అని మాజీ కేంద్రమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిపేర్కొన్నారు, శుక్రవారం మంత్రాలయం నియోజకవర్గం లో... పెద్దకడుబూరు మండలం, తారాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో... టిడిపి జిల్లా అధ్యక్షులు బి.టి.నాయుడు అధ్యక్షతన జరిగిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు నియోజకవర్గ ఇంచార్జిలు పాల్గొన్నారు. వేలాదిగా తరలివచ్చిన టిడిపి కార్యకర్తలను దేశించి కోట్ల మాట్లాడుతూ... జగన్ పాలన అవినీతిమయంగా మారి పోయిం దని మండిపడ్డారు. తన తండ్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి రెండుసార్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించినా.. ఏనాడు అవినీతి, అక్రమాలకు పాల్పడ లేదని నిజాయితీగా పరిపాలించామని గుర్తు చేశారు. టిడిపి కార్యకర్తలపై పోలీసులు చేత తప్పుడు కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,వచ్చే ఎన్నికల్లో జగన్ సర్కారుపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. టిడిపి మహానాడు వేదికగా టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన మహిళలకు "మహాశక్తి", యువ గళం, అన్న ధాత, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ ఆరు అంశాల మిని మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.జిల్లా రైతాంగం కోసం తాను రాజకీయ మార్పు కోరి చంద్రబాబు సహకారంతో వేదవతి,గుండ్రేవుల, ఆర్.డి.యస్, కుడికాలువ, ఎల్.ఎల్.సి.అండర్



గ్రౌండ్ పైప్ లైన్ సాగునీటి ప్రాజెక్టులకు జీ.వో.లు తీసుకువస్తే అధికారం చేపట్టిన తర్వాత జగన్ పనులు ప్రారంభించకపోవడం రైతు ద్రోహిగా మిగిలిపోయారని ఆరోపించారు. పెండింగ్ ప్రాజెక్టుల పనులను ప్రారంభించేలా.. సీఎంపై ఒత్తిడి తెచ్చే దమ్ము, ధైర్యం జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఎక్కడిదన్నారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి జిల్లా రైతులకు అంకితం చేసి కోట్ల కుటుంబం మాట నిలబెట్టుకుంటుందని జిల్లా ప్రజలకు మారో సారి "భరోసా" ఇచ్చారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. పసుపు జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ.రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్:www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును
PUB/0739

ఇ-టెండరు నోటీసు

దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు IREPSలో టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1. టెండరు నోటీసు నం. B/E.29-TRD-TNDR-08-23-24, తేది: 03-07-2023, టెండరు నం. B/E.29-TRD-TNDR-08-23-24. పని పేరు: 1) విజయవాడ డివిజన్-అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద విజయవాడ డివిజన్‌లోని నార్త్ సెక్షన్‌లో AKP, YLM, TUNI, CCT, SLO, APT & NDD (7 స్టేషన్లు) వద్ద COP షెల్టర్స్ ఏర్పాటుకు సంబంధించి OHE కి మార్పులు, చేర్పులు. 2) విజయవాడ డివిజన్-అమృత్ భారత్ స్టేషన్ పథకం (ABSS) క్రింద DEN / నార్త్/ BZA అధికార పరిధిలోని CCT, SLO, APT, AKP, YLM, TUNI & NDD (7 స్టేషన్లు) వద్ద ప్లాట్‌ఫారం సర్ఫేస్‌లకు అభివృద్ధి పనులు మరియు YLM (PF-1) వద్ద ప్లాట్‌ఫారం విస్తరణ. 3) విజయవాడ డివిజన్-SW I : ABS పథకం క్రింద తుని, యలమంచిలి మరియు అనపర్తి రైల్వే స్టేషన్లలో పురుషులు, స్త్రీలు, దివ్యాంగులు కొరకు విడివిడిగా ప్రత్యేక మాడ్యులర్ టాయిలెట్లు (13.0x15.5 = 188.50 చ.మీ.) మరియు వెయిటింగ్ హాల్ (10x10 = 100 చ.మీ.) యొక్క ఏర్పాటు. SW II : ABS పథకం క్రింద నిడదవోలు, సామర్లకోట, కాకినాడ టౌన్ మరియు అనకాపల్లి రైల్వే స్టేషన్లలో పురుషులు, స్త్రీలు, దివ్యాంగులు కొరకు విడివిడిగా ప్రత్యేక మాడ్యులర్ టాయిలెట్లు (13.0x15.5 = 188.50 చ.మీ.) మరియు వెయిటింగ్ హాల్ (20x10 = 200 చ.మీ.) యొక్క ఏర్పాటు. సుమారు విలువ: రూ. 2,25,47,276/-, బిడ్ సెక్యూరిటీ (బయానా): రూ. 2,62,700/-, పూర్తిచేయు కాలం: 12 నెలలు, ముగింపు తేది మరియు సమయం: 27-07-2023న 15.00గం.వరకు.

క్ర.సం.2. టెండరు నోటీసు నం. B/E.29-TRD-TNDR-09-23-24, తేది:03-07-2023,టెండరు నం. B/E.29-TRD-TNDR-09-23-24. పని పేరు: 1) విజయవాడ డివిజన్-విజయవాడ డివిజన్‌లో ABSS క్రింద అభివృద్ధి చేయబోయే 9 స్టేషన్ల యొక్క రైల్వే ప్లాట్‌ఫారాలపై 23 ఎస్కలేటర్లు ఏర్పాటు చేయుటకు సంబంధించి OHEకి మార్పులు, చేర్పులు. 2) విజయవాడ డివిజన్-విజయవాడ డివిజన్‌లో ABSS క్రింద 14 స్టేషన్ల వద్ద 28 లిఫ్టులు ఏర్పాటు చేయుటకు సంబంధించి OHEకి మార్పులు, చేర్పులు. (సుగమ్య అభియాన్) (ఫేజ్-II). సుమారు విలువ: రూ. 84,65,590/-, బిడ్ సెక్యూరిటీ (బయానా): రూ. 1,69,300/-, పూర్తిచేయు కాలం: 12 నెలలు, ముగింపు తేది మరియు సమయం: 27-07-2023 న 15.00గం.వరకు.

క్ర.సం.3. టెండరు నోటీసు నం. B/E.29-TRD-TNDR-11-23-24, తేది:03-07-2023,టెండరు నం. B/E.29-TRD-TNDR-11-23-24. పని పేరు: 1) విజయవాడ డివిజన్-అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద విజయవాడ డివిజన్‌లోని సౌత్ సెక్షన్‌లో SKM & OGL (2 స్టేషన్లు) వద్ద COP షెల్టర్స్ ఏర్పాటుకు సంబంధించి OHE కి మార్పులు, చేర్పులు, 2) విజయవాడ డివిజన్-అమృత్ భారత్ స్టేషన్ పథకం (ABSS) క్రింద విజయవాడ డివిజన్‌లోని సౌత్ సెక్షన్‌లో SKM & OGL (2 స్టేషన్లు) వద్ద ప్లాట్‌ఫారం సర్ఫేస్ లకు అభివృద్ధి పనుల ఏర్పాటు. 3) విజయవాడ డివిజన్-SW I: ABS పథకం క్రింద SKM రైల్వే స్టేషన్‌లో పురుషులు, స్త్రీలు, దివ్యాంగులు కొరకు విడివిడిగా ప్రత్యేక మాడ్యులర్ టాయిలెట్లు (13.0x15.5 = 188.50 చ.మీ.) మరియు వెయిటింగ్ హాల్ (10x10 = 100 చ.మీ.) యొక్క ఏర్పాటు. SW II : ABS పథకం క్రింద OGL రైల్వే స్టేషన్‌లో పురుషులు,స్త్రీలు,దివ్యాంగులు కొరకు విడివిడిగా ప్రత్యేక మాడ్యులర్ టాయిలెట్లు (13.0x15.5 = 188.50 చ.మీ.) మరియు వెయిటింగ్ హాల్ (20x10 = 200 చ.మీ.) యొక్క ఏర్పాటు. సుమారు విలువ: రూ. 63,95,163/-, బిడ్ సెక్యూరిటీ (బయానా): రూ. 1,27,900/-, పూర్తిచేయు కాలం: 12 నెలలు, ముగింపు తేది మరియు సమయం:

క్ర.సం.4. టెండరు నోటీసు నం. B/E.29-TRD-TNDR-12-23-24, తేది:03-07-2023,టెండరు నం. B/E.29-TRD-TNDR-12-23-24. పని పేరు: 1) విజయవాడ డివిజన్-అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద BZA-VSKP సెక్షన్‌లోని అనకాపల్లి, నిడదవోలు మరియు తాడేపల్లిగూడెం స్టేషన్ల వద్ద 12 వెడల్పు FOB లు 3 నం.లు ఏర్పాటు. 2) విజయవాడ డివిజన్-అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద BZA-VSKP సెక్షన్‌లోని సింగరాయకొండ మరియు తెనాలి స్టేషన్ల వద్ద 12 వెడల్పు FOB లు 2 నం.లు ఏర్పాటు. 3) విజయవాడ డివిజన్-అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద తాడేపల్లిగూడెం, గుణదల, మచిలీపట్నం, గుడివాడ మరియు నర్సాపూర్ స్టేషన్ల వద్ద COP షెల్టర్స్ ఏర్పాటు. సుమారు విలువ: రూ. 48,06,560/-, బిడ్ సెక్యూరిటీ (బయానా): రూ. 96,100/-, పూర్తిచేయు కాలం: 12 నెలలు, ముగింపు తేది మరియు సమయం: 31-07-2023న 15.00గం.వరకు.

క్ర.సం.1, 2,3&4 – టెండరు ఫారం ధర: రూ. లేదు.

ముగింపు తేది: క్ర.సం. 1 & 2: 27-07-2023న 15.00 గంటల వరకు, క్ర.సం. 3: 28-07-2023న 15.00 గంటల వరకు, క్ర.సం. 4: 31-07-2023న 15.00గంటల వరకు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ TrD/విజయవాడ

A0137

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inను దర్శించండి.


## ఎస్సీ బాలికల వసతి గృహం కి నూతన ప్రహరీ గోడ నిర్మించాలి

నందికొట్కూరు ప్రజాపాలన ప్రతినిధి : నందికొట్కూరు పట్టణంలో ఉన్నటువంటి ఎస్సీ బాలికల వసతి గృహం నందు ప్రహరీ గోడ లేక విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు అని తెలుసుకున్న భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకులు ఎస్సీ హాస్టల్ ను పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్ మాట్లాడుతూ పాఠశాలలు మరియు కళాశాలలు ప్రారంభమై నెలలు దాటుతున్న మరమతులకు నోచుకోకుండా ఎస్సీ బాలికల వసతి గృహం ఉన్నది . గత కొన్ని సంవత్సరాలు నుంచి ఉన్న ప్రహరీ గోడ పడిపోవడం జరిగింది వాటిని మరమ్మతులు చేయకుండా రాళ్లను పేర్చి ఇది గోడ అనేలా ఉన్నటువంటి వార్డెన్లు తాత్కాలిక గోడగా ఏర్పటూ చేశారు . హాస్టల్ ఉన్నటువంటి ప్రాంతం కేజీ రోడ్డును అనుకొని , అదేవిధంగా కోర్టు పక్కనే ఉన్నది. ప్రహరి గోడ




మరమ్మత్తులకు నోచుకోకుండా అలాగే ఉన్నందువలన విద్యార్థులు రాత్రి సమయాన భయాందోళనకు గురవుతున్నారు. ఈ దేశంలో రాష్ట్రాలలో మహిళలపై, బాలికలపై ఎన్నో అత్యాచారాలు జరుగుతున్నాయి. విద్యార్థినిలు విద్యను అభ్యసించడానికి పాఠశాలలకు మరియు కళాశాలలకు వెళ్లడానికి భయంతో ఉన్నప్పటికీ కుటుంబాలో వారు ధైర్యం చెప్పి హాస్టల్లో ఉండి చదువుకోవడానికి పంపిస్తున్నారు . కానీ ఎస్సీ సంక్షేమ బాలిక వసతి గృహాలలో మరమ్మతులకు నోచుకోకుండా ఈ విధంగా ఉండటం వలన ఎంతో మంది విద్యార్థులు హాస్టల్లో ఉండడానికి ఇబ్బందికి గురై ఇంటి బాట పట్టడం జరుగుతుంది. వసతి దీవెన అంటూ విద్యార్థులను భ్రమలోకి తోసి ఉన్నటువంటి ఎస్సీ బాలికల వసతి గృహాలను అన్ని వసతులు కల్పించకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాలికలకు రక్షణ కల్పించడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని వారన్నారు. అదేవిధంగా ఎస్సీ వెల్ఫేర్ అధికారులు రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ సంక్షేమ వసతి గృహాలను పర్యవేక్షించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్లో మరమ్మతులు చేయాలని అదేవిధంగా ఖాళీగా ఉన్న వార్డెన్,వర్కర్స్ పోస్టులను భర్తీ చేయాలని. ప్రతి హాస్టళ్లకు రెగ్యులర్ వార్డెన్ నియమించాలని డిమాండ్ చేశారు.. స్థానికంగా లేని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం హాస్టల్లో విద్యార్థులకు పెట్టాలని లేకపోతే ఎస్ఎఫ్ఐ గా హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకునేంత వరకు పోరాడతామని హెచ్చరించారు.. హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యం అమలు చేయకపోవడం సిగ్గుచేటని కావున ఇప్పటికైనా హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని లేకపోతే సంక్షేమ కార్యాలయాలు ముట్టడిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అభి రవి పాల్గొన్నారు.

## జనసైనికుడు మాతా లక్ష్మి నారాయణ ఇంటికి వెళ్ళి భౌతిక కాయాన్ని సందర్శించిన పాఠంశెట్టి సూర్యచంద్ర, జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన జగ్గంపేట గ్రామానికి చెందిన జన సైనికుడు మాతా లక్ష్మీనారాయణ భౌతికకాయాన్ని శుక్రవారం జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్య చంద్ర, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్ సందర్శించి కుటుంబసభ్యులకి ధైర్యంచెప్పి వాదార్చి లక్ష్మీనారాయణ భౌతికకాయానికి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ మాత లక్ష్మీనారాయణ ఇలా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మాత లక్ష్మీనారాయణ రోడ్డు ప్రమాదంలో గాయపడి కాకినాడలో ఒక ప్రైవేటు హాస్పిటల్ లో జాయిన్ అవడం జరిగిందని తర్వాత డాక్టర్లు ఇతనిని పరీక్షించి బ్రెయిన్ డెడ్ అయ్యిందని తెలియజేయడం జరిగింది అని అలాగే వైద్యులు మాతా లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను అవయవ దానానికి ఒప్పించడం జరిగిందని ఈ మాతా లక్ష్మీనారాయణ అవయవాలను నలుగురికి అమర్చడం జరిగిందని ఎప్పటికీ జన సైనికుడు మాతా లక్ష్మీనారాయణ ఈ నలుగురిలో బతికే ఉన్నాడని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అదేవిధంగా మన జనసైనికుడు మాతా లక్ష్మీనారాయణ జనసేన పార్టీ సభ్యత్వం చేయించుకోవడం జరిగిందని తెలియజేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన సైనికులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే ప్రమాధ భీమ కింద ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందని. సభ్యత్వం చేయించుకున్న ప్రతి జనసైనికుల కుటుంబానికి ఐదు లక్షలు ఇచ్చే విధంగా పవన్ కళ్యాణ్ గారు తలపెట్టారు. కావున మాతా లక్ష్మీనారాయణ కుటుంబానికి జనసేన పార్టీ అన్నీ విధాలా అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు. పాఠంశెట్టి సూర్యచంద్ర వెంట జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ జగ్గంపేట టౌను అధ్యక్షుడు గవరసుధాకర్, జగ్గంపేట మండల ఐటి కో ఆర్డినేటర్ సూరపురెడ్డి నరేష్, పవిడిశెట్టి సాయిచంద్ర, బుదిరెడ్డి వంశీ, శివ తదితరులు ఉన్నారు.

## జగ్గంపేట గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి: ఒమ్మి రఘురామ్

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: పంచాయితీ అభివృద్ధి అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత, కుటుంబ బాధ్యతతో పాటు సామాజిక బాధ్యత కలిగిఉండి గ్రామ అభివృద్ధికి సహకరించాలని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట సచివాలయం 1 లో ఉప సర్పంచ్ బండారు రాజా అధ్యక్షత జరిగిన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. జగ్గంపేట లో పలు సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యలు గ్రామ సభ రిజిస్టర్ లో నమోదు చేసి ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని సూచించారు. జగ్గంపేట లో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయిలు వేసే కార్యక్రమానికి అందరూ సహకరించి జగ్గంపేట గ్రామము అంతా నూతన పైపులైన్ వేసే పనులకు అందరూ పార్టీలకు అతీతంగా సహకరించాలని కోరారు.అధికారులు జగ్గంపేటలో 6800 కుళాయిలకు సంబంధించిన విధంగా ట్యాంకుల కెపాసిటీ పెంచాలని కోరారు.గ్రామములో ఉన్న ఇంటిపన్ను ఉన్న ఇళ్ళ వివరాలు, కుళాయిలు పన్ను ఉన్న వారి వివరాలు సభ దృష్టిలో పెట్టి అవసరమైతే మరో గ్రామసభ నిర్వహించి ఇంటింటికి కుళాయి వేసే ఈ కార్యక్రమం సమర్ధవంతంగా ముందుకు పూర్తి చేయాలని కోరారు.ఉపసర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ సభ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేసారు. ఎంపీటీసీ చెరుకూరి జయరాజు మాట్లాడుతూ వీరమ్మ చెరువు వాలుకు జగ్గంపేట సెంటర్లో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టి జగ్గంపేట ముంపు ప్రాంతాలను




నివారించాలని కోరారు, మండల సేవాదళ్ కన్వీనర్ కిలపర్తి వీరబాబు మాట్లాడుతూ జగ్గంపేట లో దోమలు, కోతులు, కుక్కల సమస్య పరిష్కరించాలని కోరారు. బంటు బుజ్జిబాబు మాట్లాడుతూ హరిజన పేటలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ గ్రామ సభలో పంచాయితీ కార్యదర్శి గణేషుబాబు,ఆర్ డబ్ల్యు యస్ జేఈ రాంజీ, ఎంపీటీసీ ఆకుల శ్రీధర్,వార్డు మెంబర్లు సత్తి శివారెడ్డి,చిట్టిమాని సత్యనారాయణ,కోడూరి సత్యనారాయణ, చెలికాని హరి,నీలపల్లి అప్పారావు, పచ్చిపులుసు వీరబాబు,దత్తి శ్రీనివాసు,సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు విద్యార్థులకు సంబంధించిన సామాగ్రి పంపిణీ



కారంపూడి..జులై07...ప్రజాపాలన.. ప్రతినిధి... పట్టణము లో నీ సూర్య కిరణ్ పామేన్ కాప్ మానసిక వికలాంగుల స్కూల్లో వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో పిల్లలకు నోట్ బుక్స్ ,వాటర్ బాటిల్స్, నప్కిన్స్ ,జామెంట్రీ బాక్స్ లు, బిస్కెట్ ప్యాకెట్స్ ,తదితర వస్తు సామాగ్రిని అందజేసారు.ఈ కార్యక్రమంలో జోన్ విజిట్ జోన్ చైర్మన్ ను ఆహ్వానించి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భవిరిశెట్టి రామారావు జోన్ చైర్మన్ డివి శైలజ డిస్టిక్ ఆఫీసర్ లక్ష్మీరాజ్యం వనితా క్లబ్ అధ్యక్షురాలు కరాలపాటి శ్రావణి ప్రధాన కార్యదర్శి కొత్త శశివదన ట్రెజరర్ కలవల దివ్య భవాని కాకుమాను సునీత, కొత్త రజిని, సురే పరిమళ, కరాలపాటి కృష్ణవేణి, వాసవి క్లబ్ అధ్యక్షుడు కర్నాటి నరసింహారావు స్పెషల్ టీచర్ వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పలకలు పెన్నులు పంపిణీ



కారంపూడి..జులై07. ప్రజాపాలన... ప్రతినిధి :మండలంలోని పెద్ద కొదమ గుండ్ల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్) నందు పూర్వ విద్యార్థి గుబిలి నరసింహారావు తండ్రి ప్రసాదరావు చేతుల మీదగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పలకలు పెన్నులు పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరముల నుండి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పలకలు పెన్నులు పంపిణీ చేస్తున్నామని విద్యార్థులు బాగా చదువుకొని నేటి బాలురే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రాణి ఉపాధ్యాయులు బి సురేష్ విద్యా కమిటీ చైర్మన్ బండ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## టి ఎల్ ఎన్ ఆచార్యులు భౌతిక కాయానికి నివాళుల ర్పించిన మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జులై 7 ప్రజాపాలన ప్రతినిధి:భగవద్ రామానుజ గోష్టి వ్యవస్థాపకులు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త తట్టా లక్ష్మీనరసింహాచార్యులు ఆచార్యుల భౌ తిక కాయానికి మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించా రుఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కంచేటి గీతారా ణి, నలజాల రాము, కర్నాటి వెంకటేశ్వరరావు, తాండ వ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## పల్నాడు జిల్లా పోలీస్ క్లినిక్ మెడికల్ ఆఫీసర్గా డాక్టర్ ఎం స్రవంతి



పల్నాడు జిల్లా.(క్రైమ్ రిపోర్టర్). నరసరావుపేట. జూలై 7 (ప్రజా పాలన ప్రతినిధి):బాపట్ల జిల్లా కనగాల పి హెచ్ సి నుండి పల్నాడు జిల్లా కేంద్రం అయిన నరసరావుపేట లోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న పోలీస్ క్లినిక్ కు మెడికల్ ఆఫీసర్ గా డిప్యూటేషన్ మీద వచ్చిన డాక్టర్. ఎం స్రవంతి, సి ఏ ఎస్ . శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి ఐపిఎస్ ని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసినారు.



# "ప్రాజెక్ట్ కే" మేకర్స్ ప్రౌడ్ మూమెంట్.!




ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పేరు పాన్ ఇండియా వైడ్ గా తన బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ "సలార్" తో మారు మోగుతూ ఉండగా ఈ భారీ చిత్రం తర్వాత ప్రభాస్ చేస్తున్న మరో బిగ్గెస్ట్ విజువల్ ట్రీట్ చిత్రం "ప్రాజెక్ట్ కే". అయితే దీనిని ఏకంగా వరల్డ్ క్లాస్ ప్రాజెక్ట్ గా మేకర్స్ అనౌన్స్ చేయగా ఇప్పుడు అదే రీతిలో ఈ చిత్రం దూసుకెళ్తుంది. మరి లేటెస్ట్ గా అయితే మేకర్స్ ఈ భారీ చిత్రం యూనిట్ ప్రపంచ ప్రఖ్యాత కామిక్ కాన్ ఇంటర్నేషనల్ వారితో టై అప్ అయ్యారు.మరి ఈ ఈవెంట్ కి టై అప్ అయ్యిన మొదటి ఇండియన్ సినిమాగా అయితే ఇప్పుడు ప్రాజెక్ట్ కే నిలిచింది. మరి ఈ జూలై 20న యూఎస్ లో జరిగే ఈవెంట్ లో అయితే ఈ భారీ చిత్రానికి సంబంధించి మరిన్ని ఇంట్రెస్టింగ్ అంశాలు రానున్నాయి. దీనితో ఈ ప్రౌడ్ మూమెంట్ ని అయితే నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ వారు ఆనందంగా షేర్ చేసుకున్నారు. మొత్తానికి అయితే ఫ్యాన్స్ అంతా ఆ బిగ్ డే కోసం ఎగ్జైటింగ్ గా ఎదురు చూస్తున్నారు.

# 'సలార్' ఆయన పెద్ద పాజిటివ్ ఎలిమెంట్..!

కేజీఎఫ్ లో అనంత్ నాత్.. ప్రకాష్ రాజ్ లు కనిపించింది కొన్ని నిమిషాలు అయినా కూడా వారి పాత్రలు ఎంత పవర్ ఫుల్ గా ఉంటాయో అందరికి తెల్సిందే. ప్రస్తుతం కేజీఎఫ్ మేకర్ ప్రశాంత్ నీల్ 'సలార్' సినిమాను చేస్తున్నాడు. కేజీఎఫ్ మాదిరిగానే సలార్ కూడా రెండు పార్ట్ లుగా రాబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది.సలార్ 1 టీజర్ తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టీజర్ లో సీనియర్ నటుడు టిను ఆనంద్ ఎక్కువ స్క్రీన్ స్పేస్ ను దక్కించుకున్నాడు. అంతే కాకుండా ఆయన డైలాగ్ కూడా టీజర్ స్థాయిని పెంచేసింది అనడంలో సందేహం లేదు. హీరో పాత్రను ఎలివేట్ చేయడం కోసం టిను ఆనంద్ తో చెప్పించిన డైనోసర్ డైలాగ్ అదిరి పోయింది.ఆ డైలాగ్ ఆయన కాకుండా మరెవ్వరు చెప్పినా కూడా అంత స్ట్రాంగ్ గా ఉండేది కాదు అంటూ నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు. ఇదే సమయంలో టిను ఆనంద్ గురించి సోషల్ మీడియాలో.. ఇంటర్నెట్ లో తెగ వెతికేస్తున్నారు. టిను ఆనంద్ గతంలో తెలుగు లో పలు సినిమాల్లో కనిపించాడు.ముఖ్యంగా బాలయ్య నటించిన 'ఆదిత్య 369' సినిమా తో పాటు చిరంజీవి నటించిన 'అంజి' సినిమాల్లో కీలక పాత్రల్లో నటించాడు. ఆ తర్వాత సాహో.. సీతా రామం సినిమాల్లో కూడా కనిపించాడు. టిను ఆనంద్ కేవలం నటుడు మాత్రమే కాకుండా ఒక మంచి రచయిత ఇంకా దర్శకుడు అంటూ పలు సినిమాలతో నిరూపించుకున్నాడు.దర్శకత్వం మానేసి రెండు పదుల సంవత్సరాలు అవుతుంది. కానీ నటుడిగా మాత్రం ఈ వయసులో కూడా వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్ ను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాడు. హిందీ ఇంకా సౌత్ ఇండియన్ భాషల్లో టిను ఆనంద్ ఈమధ్య చేసిన పాత్రలు మంచి పేరును తెచ్చుకున్నాయి.సలార్ సినిమాలో టిను ఆనంద్ పాత్ర ఎంత చిన్నది అయినా కూడా ఆయన ఉండటం అనేది సినిమాకు పాజిటివ్ బజ్ వచ్చేలా చేస్తుందని.. అంతే కాకుండా



ఆయన సినిమాకు ఒక పాజిటివ్ ఎలిమెంట్ గా ఉంటాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సలార్ సినిమా మొదటి పార్ట్ సెప్టెంబర్ లో రానుండగా.. రెండవ పార్ట్ వచ్చే ఏడాది లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి.


# డిజప్పాయింట్ చేస్తున్న అనిరుద్.?




మన సౌత్ ఇండియా సినిమా దగ్గర మ్యూజిక్ కి ఎంత ప్రాధాన్యత ఉంటుందో తెలిసిందే. ఓ సినిమాలో సంగీతం ఇప్పుడు ఆ చిత్రానికి చాలా మేజర్ రోల్ పోషిస్తున్నాయి. మరి ఇప్పుడు ఎరా లో అయితే తమిళ్ నుంచి యంగ్ అండ్ టాలెంటెడ్ మ్యూజిక్ దర్శకుడు అనిరుద్ శకం నడుస్తుండగా ఇప్పుడు అయితే అనిరుద్ మ్యూజిక్ విషయంలో మూవీ లవర్స్ లో టాక్ నడుస్తుంది.అనిరుద్ ఈ మధ్య కాలంలో ఇచ్చిన ఫస్ట్ సింగిల్స్ కానీ పలు చిత్రాలకు బ్యాక్గ్రౌండ్ స్కోర్ లు కానీ సెన్సేషన్ ని సెట్ చేసాయి. కానీ లేటెస్ట్ గా ఎంతో హైప్ ఉన్న చిత్రాలు "లియో" అలాగే ఇపుడు సూపర్ స్టార్ రజిని నటిస్తున్న చిత్రం "జైలర్" చిత్రాలు నుంచి ఫస్ట్ సింగిల్స్ రిలీజ్ కాగా ఇవి మాత్రం అనిరుద్ మార్క్ లో లేవనే టాక్ ఎక్కువగా వినిపిస్తుంది.అనిరుద్ ఫస్ట్ సింగిల్ అంటే ఇన్స్టంట్ చార్ట్ బస్టర్ కానీ ఈ రెండు లేటెస్ట్ సాంగ్స్ కూడా అయితే యావరేజ్ గానే ఉండడంతో ఇక అనిరుద్ మ్యూజిక్ డౌన్ అవుతుంది అని టాక్ ఇపుడు మొదలైంది. మరి మళ్ళీ ఏదన్నా సాంగ్ కి సాలిడ్ కం బ్యాక్ ఇస్తాడో లేదో చూడాలి.

# సుశాంత్ సింగ్ ఆశపడిన పాత్రలో మరో స్టార్!

బాలీవుడ్ యువ నటుడు సుషాంత్ సింగ్ మరణం అభిమానుల్ని ఎంతగా కలచి వేసిందో చెప్పాల్సిన పనిలేదు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన సుషాత్ సరిగ్గా పెద్ద స్టార్ గా ఎదుగుతోన్న సమయంలోనే అకాల మరణం ఎంతగానో బాధించింది. ఇక పరిశ్రమలో సుశాంత్ పెద్ద స్టార్ అవ్వాలని కలలు కనేవాడు.ఆ దిశగా ఓ పక్కా ప్రణాళికతో జర్నీ సాగిస్తున్నాడు. తనకంటూ కొన్ని ప్రత్యేకమైన సినిమాలు చేయాలని ఉండేది. అలాంటి సినిమాల్లో మురళీకాంత్ పేట్కర్ జీవితకథ ఒకటి. ఆర్మీలో అనుభవజ్ఞుడైనా క్రీడల్లో ఎన్నో సమస్యలు ఎదుర్కున్నారు ఈయన.అందుకు రాజకీయ కారణాలు సహా చాలానే




ఉన్నాయి. ఎదిగే క్రమంలో ఆయన ఎంతగా శ్రమించేవారు? అన్నది నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం. అలాంటి వ్యక్తి జీవిత కథలో నటించాలని సుషాంత్ ఎప్పుడూ ఆశపడేవారు. ఓ సందర్భంలో తన కథలో నటించడాలని పబ్లిక్ గానే చెప్పాడు.అయితే ఆ కల నెరవేరకుండానే అస్తమయం అయ్యాడు. ఇప్పుడా లెజెండ్ బయోపిక్ లో నటించే అవకాశం మరో యువ నటుడు కార్తీక్ ఆర్యన్ అందుకున్నాడు.'చందు చాంపియన్ 'టైటిల్ తో ఈ చిత్రాన్ని కబీర్ ఖాన్ తెరకెక్కిస్తున్నారు. ఈ పాత్ర కోసం ఆర్యన్ ఖాన్ ని ప్రత్యేకంగా సన్నదం చేసినట్లు తెలుస్తోంది. క్రీడల్లో ప్రత్యేకమైన శిక్షణ తీసుకున్నాడుట. ట్రైనింగ్ సమయంలో మురళీ పేట్కర్ ఎలా ఉండేవారు? అతని శిక్షణ ఎలా ఉండేది? రోజుకు ఎన్ని గంటలకు కష్టపడేవారు? ఆయనలో కమిట్ మెంట్ లెవల్స్ ఎలా ఉండేవి? వంటి అంశాలపై ప్రత్యేకంగా ఫోకస్ చేసి ఆర్యన్ ట్రైనింగ్ అయినట్లు చెబుతున్నారు. ఇందులో హీరోయిన్ పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంది.

దీనిలో భాగంగా ఇప్పటికే చాలా మంది భామల్ని పరిశీలించారు. తుదిగా శ్రద్ధాకపూర్ ని తీసుకునే అవకాశం ఉందని వినిపిస్తుంది. ఈసినిమాకి సంబంధించి అన్ని పనులు పూర్తిచేసి వచ్చే ఏడాది జూన్ 14న రిలీజ్ చేయనున్నారు.

# "బ్రో" నుండి మై డియర్ మార్కండేయ రిలీజ్ కి రెడీ!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఫాంటసీ కామెడీ ఎంటర్టైనర్ బ్రో. ప్రముఖ నటుడు, దర్శకుడు సముద్ర ఖని దర్శకత్వం లో తెరకెక్కిన ఈ చిత్రం జులై 28, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ కాబోతుంది. ఈ చిత్రం రిలీజ్ కి దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ ను వేగవంతం చేయడం జరిగింది.ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం లోని ఫస్ట్ సింగిల్ అయిన మై డియర్ మార్కండేయ రిలీజ్ పై మేకర్స్ సరికొత్త అప్డేట్ ఇచ్చారు. త్వరలో ఫస్ట్ సింగిల్ రిలీజ్ కానున్నట్లు సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు. మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# మరో ఛాలెంజింగ్ రోల్ లో జాన్వీకపూర్!



బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ కెరీర్ ఆరంభంలోనే సాహసోపేతమైన రోల్స్ కి సై అంటోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మాజీ వైమానిక దళ అధికారి గుంజన్ సక్సేనా జీవిత కథలో జాన్వీ కపూర్ నటించింది. ఇది జాన్వీకి ఎదురునై తొలిసవాల్. ఆ పాత్ర ఎంతగా శ్రమించిందో తెలిసిందే. పైలెట్ పాత్ర కొసం ప్రత్యేక శిక్షణ తీసుకుంది...గుంజన్ ఆహార్యాన్ని...పాత్ర ఆత్మని పట్టుకోవడానికి జాన్వీ రేయింబవళు శ్రమించాల్సి వచ్చింది.ఇక ఆన్ సెట్స్ షూట్ సమయంలోనూ ఎన్నో సవాళ్లను ఎదుర్కుంది. అప్పటివర కూ ఏ సినిమా కోసం అంతగా కష్టపడలేదు. జాన్వీని తొలిసారి గుంజన్ సక్సేనా రోల్ తో అడుగడుగానా సవాల్ ఎదుర్కోవాల్సి వచ్చింది. సినిమా ఆశించిన ఫలితాలు సాధించనప్పటికీ జాన్వీ కష్టానికి తగ్గ గుర్తింపు దక్కింది. ఈ నేపథ్యంలో తాజాగా జాన్వీ మరో సాహసోపేతమైన పాత్రలో నటిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. జాన్వీ కపూర్ ప్రధాన పాత్రలు సుదాన్షు సరియా దర్శకత్వంలో 'ఉలర్ఝ' అనే సినిమా చేస్తుంది. తాజాగా ఈ సినిమా మొదటి షెడ్యూల్ కూడా పూర్తిచేసినట్లు ఆలస్యంగా బయటకు వచ్చింది. ఈ విషయాన్ని రివీల్ చేస్తూ జాన్వీ కొన్ని ఫోటోల్ని పంచుకుంది. 20 రోజులు చిత్రీకరణ పూర్తిచేసినట్లు తెలిపింది. ఇక కథ విషయానికి వస్తే ఇది దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కుతోన్న చిత్రం.ఇందులో ఐఎఫ్ ఎస్ అధికారిణి పాత్రలో జాన్వీ నటిస్తోంది. దేశ భక్తి కుటుంబం నుంచి వచ్చిన ఓ మహిళ కథ ఇది. అధికారిణిగా ఉన్నప్పుడు ఆమె ప్రయాణంలో ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారా? వంటి విషయాలు సినిమా లో ప్రధానంగా చర్చించబోతున్నారు. అయితే ఆ అధికారణిని పేరుని మాత్రం ఇంకా రివీల్ చేయలేదు. మరి ఆ రహస్యాన్ని ఏ కారణంతో రివీల్ చేయలే దు? అన్నది తెలియాలి. ఇందులో గుల్షన్ దేవయ్య...రోషన్ మాథ్యూ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం జాన్వీ ఓ తెలుగు సినిమా కూడా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటిస్తోంది. కొరటాల శివ ఈ చిత్రాన్ని 'దేవర' టైటిల్ తో తెరకెక్కిస్తున్నారు.

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.